Reg. No. 1118

విడివత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Editor : S. SAMBHU PRASAD.

Vol. 30. Andhra Patrika Madras, Saturday, 26-6-43 No. 73

క్రమేణ రాజ్యాధికార పరిత్యాగం

ఇండియాలో కొత్తరాజప్రతినిధి చేయవలసినపని

ఎకానమిస్టు పత్రిక సూచన

లండను, జూను 25:—

నూతన రాజప్రతినిధి ఇండియాలో చేయవలసిన పనులను గురించి ఎకనామిస్టు పత్రిక ఇట్లు వ్రాసినది:—

గౌరవంగా బయటపడటానికి అధికారాన్ని పరిత్యజించటానికి దారిని చూపే బాధ్యత వేవెల్ భుజస్కంధంపై బడ్డది. సహకారానికి, అభ్యుదయానికి ఆటంకమైతే, ఎంతటి మేధావంతుడు, సమర్థుడైన బ్రిటిషు అధికారిసైనా సరే ఆయనను తొలగించటానికి అరమరచెయ్యరాదు. పర్యభారతవర్షం అసాధ్యమో, ఆచరణీయమో లేక భారతవిభజన అగత్యమో వచ్చే పదేండ్లలో ఆయన కనుక్కోవాలి. ఇదంతా అల్లా ఉండగా కాంగ్రెసు ఇప్పుడుపోయే గ్రుడ్డితోవ నుంచి బాధ్యతగలజాతిగా దేశాన్ని తయారు చెయ్యటానికి వీలుందో లేదో ఆయన తెల్సుకోవాలి. భారత స్వాతంత్ర్యం వచ్చేనాటికి ఈ సమస్యలు, ప్రయత్నాలు తేలిపోవాలి. వీటిపరిష్కారానికి ఇండియా బ్రిటను గూడా సంసిద్ధం గావాలి.

భారతీయులలో వైషమ్యాలు

ఇప్పటి వైషమ్యాలు ఉంటూండేవరకూ, భారతీయుల్లో తమవిషయమై భిన్నాభిప్రాయాలుఉండేంతవరకూ, భారత ప్రభుత్వ విధానంలో పెద్దమార్పు వస్తుందని వేవెల్ చెప్పలేడు.

కాంగ్రెసు, లీగు కోరేదానికి ఒక పొంతనా కుదరకుండా ఉంది. అయితే బ్రిటిషువాళ్లకు భారతీయులకూ వుండే పరస్పర అవిశ్వాసాన్ని తొలగించటం ఒక ఘనకార్యంకాదు. ముందు వుభయుల్లోనూ మానసిక పరివర్తనం కలగాలి. అది చాలా అవసరం. రెండవది భారతీయుల్లో సమర్థమైన వాస్తవ పరిస్థితులు నెరిగి యుండే కొత్తనాయకత్వం రావాలి. బ్రిటిషు వుద్దేశ్యాలను శంకించటం భారతదేశంలోని రెండుపార్టీల పెద్దలకు అనువాయితీ అయిపోయింది.

అయితే అవిశ్వాసపాత్రులను ఈఅతివాదులు చెప్పేదే నిజంగా భారతదేశం అర్థిస్తోందా అనేదే ఇప్పటి ప్రశ్న. వీళ్లే నా దేశానికి నిజమయిన ప్రతినిధులా? దేశంలో సామరస్యం, సమరసత్వం, నెలకొల్పటానికి వైస్రాయికి చక్కని అవకాశం చిక్కింది. ఇదివరకు రాజకీయంగా గాని, సాంఘికంగా గాని భారతదేశంలోని అధికారులు, అనధికారులు ఏకముఖంగా ఆలోచించ లేకపోయారు. కొంతవరకు ఇర్విన్ ప్రభువు గాంధీగారితో ఏకముఖంగా, ఆలోచించియుండవచ్చు. రాజకీయాల్లోకన్న ఆధ్యాత్మిక విషయాల్లోనే వీరికి ఏకీభావం అమరిందనిద్యోతకమైంది. అధికారవర్గం ఎప్పుడూ దూరంగానే ఉంటూవచ్చింది. రాజకీయవేత్తల మాట చెప్పబడనేలేదు. రాజప్రతినిధిగా నియమించబడిన చాలా కొద్ది మంది సామాన్యుల్లో సర్ వేవెల్ ఒకడు. ఇప్పుడుండే ఈ అగాధాన్ని పూడ్చి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య సామరస్యాన్ని నెలకొల్పవచ్చు. ప్రభుత్వవర్గము భారత ప్రజల సేవకులనీ, ధర్మకర్తలనీ బుజువు చెయ్యగలగవచ్చు.

ఇప్పుడు బ్రిటనుకుగాని, ఇండియాకు గాని, ఆర్థిక, సాంఘిక పునర్నిర్మాణం అవసరం. ప్రజలకు కావలసింది గంజీ కూడు. వీటివిషయం ముందు చూసి, భారతీయ నాయకులు తమ శ్రేయానికి బాధ్యతను వహించాలెనని వైస్రాయి విన్నవించాలి. ఇప్పుడీ నిస్పృహావేళ అసుపడని ఆశ, గర్వించదగినజాతిలక్షణాలు గోచరించకపోవచ్చు. ఇని అవుపించటానికి వైస్రాయి క్రొత్త మార్గం చూపించవచ్చును.

విభేదాలు

గాంధీ, నెహ్రూ, జిన్నాలు భిన్న ప్రకృతులుగలిగి పొత్తులేకుండా వున్నారు. వీళ్లిద్దరూ వుంటుండేంతవరకు పరిష్కారపు ఆశ లేశంగూడా వుండదు. కాంగ్రెసు గత సాలున భారతీయేతరులపై అర్థంలేని తీవ్రమైన క్రూరమైన తిరుగుబాటును లేవదీసింది. ముస్లిలీగు నిస్పృహత్వంతో అంటీముట్టనట్లు చూస్తూ కూర్చుంది. భారత ప్రభుత్వమో కఠినంగా దాన్ని అణచటానికి పుక్యమించింది.

ఆఖరువైస్రాయి!

ఇండియా రక్షించబడాలి, ఇండియా పోషించబడాలి ఇండియా స్వతంత్రం కావాలి, వేవెల్ బ్రిటిషువాళ్లచే ఎన్నుకోబడ్డ ఆఖరువైస్రాయి. ఈ సైనికుడు రాజకీయవేత్తయై పైపునాదులపై కృషిచెయ్యవలసియున్నది.

సిరియాలో మిత్రసేనల కేంద్రీకరణము

దండయాత్రసన్నాహాలు - గోబెల్సు ప్రకటన

లండను, జూను 25:—

ఉత్తరాఫ్రికాలో ట్యూనీసియాలో విజయము సాధించిన మాంట్గొమరీగారి అష్టమ బ్రిటిషుసైన్య మిప్పుడు ఉత్తరాఫ్రికాలో లేదు. సిరియాలో నున్నదని జర్మనుసైనికాధికార్లు స్వీడను దేశపు పత్రికా విలేఖరులతో చెప్పిరి. ఉత్తరాఫ్రికాలో అష్టమ బ్రిటిషు సైన్యమునకు బదులు క్రొత్త అమెరికను సేన వచ్చినది.

సిరియాలో అష్టమ బ్రిటిషుసైన్యముతో పాటు తొమ్మిదవ పదియవ బ్రిటిషుసైన్యములను ఇటీవల నరుదెంచిన అమెరికను సేనయును కలవు. సన్నాహములు పూర్తియైనవనియు సిరియానుండి మిత్రబలములు యుద్ధం ప్రారంభించుటకు కక్కు. వకాలము పట్టదనియు జర్మను సైనికాధికారులు వాకొనిరి.

మిత్రబలమును గురించి గోబెల్సుగారు

జర్మనీ ప్రచారశాఖామాత్యులగు గోబెల్సుగారు డాన్‌రీచ్ పత్రికలో వ్రాసిన వ్యాసములో, మిత్రబలములు యూరోపుపై దండెత్తుటకు చేయు ప్రయత్నముయొక్క జయాపజయములపై ప్రస్తుత ప్రపంచ యుద్ధ ఫలిత మాధారపడియుండుననియు, యూరోపులో తన యిమ్ముమువచ్చినంతోటికి సేనను తీసికొనిపోయి దింపుటకు వలయునన్నివాహనములు మిత్రమండలికి ఉన్నవనియు, ఒప్పుకొనిరి. కాని జర్మనులు సర్వసిద్ధముగా నుండుటవల్ల మిత్రమండలి ఎత్తులు వారికాశ్చర్యము కలిగింపజాలవనిరి. అచ్చగా విమానదాడులవల్ల జర్మనీ ఇటలీలను వంచవచ్చునని బ్రిటను తలచుట భ్రమయని నిర్ధారించిరి.

ఇటలీవట్ల జర్మనీ స్వలాభవైఖరి

ఇటలీని జయించి మిత్రసేనలు బ్రెన్నరు కనుమద్వారా జర్మనీలో ప్రవేశింపకుండ నిరోధించుటకు 10 జర్మను డివిజనులు ఇటలీ ఉత్తరభాగమున నుంచబడినవి. జర్మనీ స్వరక్షణ విషయము చూచుకొనుచున్నదే కాని యుద్ధములో ఇటలీకి సహాయము చేయుసంగతి అంతగా యోచించుటలేదు.

జర్మనీలో 49 ఏళ్లవారందరు వెంటనే సైనిక శిక్షణ పొందవలెనని ఉత్తరువు వెలువడెను.

ముస్సోలినీ అస్వస్థత?

ఇటలీలో శీఘ్రోదయము ఇటలీ నియంత ముస్సోలినీ అధ్యక్షత క్రింద ఫాసిస్టుపార్టీ డైరెక్టరుల సభ జరిగినట్లు ఇటాలియను రేడియో చెప్పెను. ముస్సోలినీ చాలా జబ్బుగా ఉన్నట్లును ఈ సంగతి బయటపడిన ఇటలీలో ముస్సోలినీ ఫాసిస్టుపార్టీకి వ్యతిరేక ప్రచారము హెచ్చునను తలపున ఆ సంగతి బయటపెట్టకుండ వుంచినట్లును కొన్నివార్తలు తెలుపుచున్నవి.

ఇటలీ సంధికై యత్నించలేదు

ముస్సోలినీ అల్లుడగు కియానో ప్రభువు ద్వారాను వెనక బ్రిటనులో ఇటాలియను రాయబారిగానుండిన గ్రాండీ ప్రభువు ద్వారాను మిత్రమండలితో సంధికై ఇటలీ ఇటీవల రాయబారములు జరిపెనువార్త నిరాధారమని అమెరికా సంయుక్తరాష్ట్రముల మంత్రి హుల్ గారు వాషింగ్టను నగరములో పత్రికా విలేఖరుల సమావేశములో ఒక ప్రకటనచేసిరి.

చైనా యుద్ధ వార్షికోత్సవం

లండనులో 7 తేది సభ జరుపబడును

లండను, జూను 25:—

ఆరేళ్లనుండి జపానుతో చైనాయుద్ధము సేయుచున్నది. చైనాపట్ల తమ గౌరవమును వెలిబుచ్చుటకుగాను బ్రిటిషు ప్రభుత్వం వారు లండనులో ఆల్బర్టు హాలులో చైనాయుద్ధముయొక్క ఆరవ వార్షికోత్సవమును జూలై 7 తేది అత్యంత వైభవముగా జరుపనున్నారు. ఆనాడు అచ్చటి సభకు ఉపప్రధాని అట్లీగారధ్యక్షత వహింతురు. విదేశాంగమంత్రి ఈడెను గారును, చైనా రాయబారి హూ గారును, బ్రిటిషుసామ్రాజ్యదేశముల ప్రతినిధులును ఉపన్యసింతురు.

వాషింగ్టను, జూను 25:—

నైరృతి పసిఫికు ప్రాంతమున అమెరికను విమానములు సాలమనుదీవులలో మూడు స్థలములలో బాంబులువేసి చాలా మంటలు బయలుదేరదీసెను. విమానాశ్రయమునకు కొంత నష్టము కలిగినది.

ఐర్లాండు ఎన్నికలు

డీవెలరాపార్టీకి అన్నిపార్టీల కంటె వెవెచ్చు మెజారిటిలేదు

డబ్లిన్, జూను 25:—

ఐర్లాండు ఎన్నికలలో అన్నినియోజకవర్గాల ఫలితాలు యిప్పుడు తెలిసెను. డీవెలరాపార్టీయను "ఫియానాఫెయిల్" పార్టీకి 67 స్థానాలు లభించెను. ప్రతిపక్షులకు 71 స్థానములు లభించియున్నవి. దీనివల్ల అన్ని ప్రతిపక్షముల సమష్టిబలముకంటె మించే మెజారిటీ డీవెలరాపార్టీకి రాలేదు. 1938 ఎన్నికలలో డీవెలరాపార్టీకి ఇట్టి మెజారిటీయుండెను.

పార్టీలబలము

డీవెలరా పార్టీవారు 67 సభ్యులు ఎన్నుకోబడి ప్రతిపక్షాలలో పయిన్ గెయిలు పార్టీవారు 32 మంది కార్మికులు 17 మంది రైతులు 14 స్వతంత్రులు 8 మంది ఎన్నుకోబడి యున్నారు.

ఫ్రాన్సు ఆర్థిక విధానం

ఒకటే బడ్జెటు ఒకటే నాణ్యం ఏర్పరచు ప్రయత్నం

ఫ్రాన్సు కమ్యూనిస్టులపై నిషేధాల రద్దు

లండను, జూను 25:—

ఉత్తరాఫ్రికాలో మిత్రమండలి పక్షమున పనిచేయుచున్న జీరోగారి ఫ్రెంచి పక్షమును డీగాల్ గారి ఫ్రెంచిపక్షమును తమసేవలను ఏకముచేసి ఒకే గొప్ప ఫ్రెంచి సైన్యముగా ఏర్పరచుటకు నిశ్చయించెను. ఇరుపక్షముల ప్రతినిధులు కల పాలకవర్గమను ఫ్రెంచి దాస్యవిమోచన సంఘములో కొలది రోజుల క్రిందట ఇట్టి తీర్మాన మామోదింపబడెను. ఇప్పుడింకొక క్రొత్త ప్రయత్నము జరగనున్నది. దాస్యవిమోచన సంఘసభలో ఆర్థికశాఖకు అధిపతియగు మర్విల్లీగారు త్వరలో లండను రానున్నారు.

ఒకటే ఆర్థిక విధానం

జీరోగారి స్వాధీనమందున్న ఫ్రెంచి ప్రాంతములు డీగాల్ గారి స్వాధీనమందున్న ఫ్రెంచి ప్రాంతములు అనుభేదము లేకుండ అన్ని ఫ్రెంచి ప్రాంతములకు ఒకే బడ్జెటు (ఆయవ్యయ పట్టిక) ఉండుటకును, అన్ని ఫ్రెంచి ప్రాంతములకు ఒకే ఫ్రాంకు నాణెము ఉండుటకును ఏర్పాటు జరుగుట అవసరమని మర్విల్లీగారు బ్రిటిషు ప్రభుత్వాధికారులకు సూచింతురు. ఇప్పుడు జీరోపక్షమువారి స్వాధీనమునందున్న ప్రదేశములలో ఒక ఫ్రాంకు నాణెము అమలులో నున్నది. 200 ఫ్రాంకు లోక బ్రిటిషు పౌను చొప్పున దాని మారకపురేటు. డీగాల్ పక్షమువారి అధీనమునందున్న ప్రదేశములందు అమలులోనున్న ఫ్రాంకు నాణెమునకు, 176 ఫ్రాంకు లోక పౌను చొప్పున మారకపురేటు. ఈ మారకపు భేదము తొలగించి ఒకే మారకపురేటుగల ఫ్రాంకును ఫ్రెంచి ప్రదేశము లన్నిటిలోను అమలు జరుగునట్లు చూచుట ముఖ్యమని మర్విల్లీ గారివాదము. జీరోగారి ప్రాంతములకు ఒక బడ్జెటు డీగాల్ గారి ప్రాంతముల కొక బడ్జెటు విడిగా ఉండకూడదుకూడ వీరు గట్టి పట్టుదల తెలియజేసెదరు.

ఫ్రాన్సు బంగారము మార్షెనికు లోనున్నది

జర్మనీ ఫ్రాన్సును ఆక్రమించినప్పటికి, ఫ్రాన్సు బంగారములో అత్యధికభాగము అమెరికా సంయుక్తరాష్ట్రములకు దగ్గరనున్న మార్టినిక్ దీవికి తాగిపోయెను. మార్టినికులోని ఫ్రెంచి అధికారులతో ఒడంబడిక కుదిరినచో ఆ బంగారము జీరోడీగాలుల స్వాధీనమునకువచ్చును.

కమ్యూనిస్టులపై నిషేధముల రద్దు

ఫ్రెంచి పాలకవర్గమను ఫ్రెంచిదాస్యవిమోచన సంఘ సభలో నిన్న చాలా ముఖ్యమైన విషయములను గురించి నిర్ణయము జరిగెను. విచీ ఫ్రెంచి ప్రభుత్వము ఫ్రాన్సులో కమ్యూనిజం వుండరాదనియు కమ్యూనిస్టు పార్టీ అక్రమమైనదనియు శాసించియుండెను. ఆశాసనమును యిప్పుడు ఫ్రెంచి దాస్యవిమోచనసంఘము రద్దుచేసినది. ఫ్రాన్సు పార్లమెంటులో కమ్యూనిస్టు పార్టీ సభ్యులుగా నుండినవారు 26 మంది ఉత్తరాఫ్రికాలో ఆశాసనము ప్రకారం ఖైదీలుగా నుండిరి. వారిప్పుడు విడుదలయైరి.

మిత్రమండలి పట్ల సద్భావం కలిగియున్నందుకుగాను, విచీ ప్రభుత్వం ఉత్తరాఫ్రికాలో నిర్బంధించిన వారందరు కూడ విడుదలయగుచున్నారు.

గవర్నరుల హెచ్చుఖర్చుల ఆమోదం

న్యూఢిల్లీ, జూను 26:—

యుద్ధపరిస్థితులవల్ల సామానుల నెలలు చాలాపెరిగిపోయియున్న కారణమున గవర్నరులు తమ స్వంతవిషయాలకుగాను ఖర్చులకింద అవసరమైనంతవరకు ఎక్కువవ్యయము చేయవచ్చునని ఉత్తరువులు గెజిటులో ప్రకటింపబడెను.

రూజ్‌వెల్టు వీటో - కాంగ్రెసు పునరామోదము

సమ్మెలు నిషేధించుబిల్లు చట్టమైనది

వాషింగ్టన్, జూను 25:—

అధ్యక్షుడు రూజ్‌వెల్టుగారు సమ్మెలు తుదముట్టించు బిల్లును వీటో చేసెను.

బిల్లు సదుద్దేశ్యముతో గావింపబడినదనూ దానివల్ల ముఖ్యమగు యుద్ధపరిశ్రమలలో సమ్మెలు జరుగుననను నమ్మకం తనకున్నదని సెనేటుకు పంపిన సందేశంలో రూజ్‌వెల్టుగారు వ్రాసిరి.

సైనికసేవ వయఃప్రమాణం

సైనికసేవ వయఃప్రమాణమును 45 నుండి 60 వరకు హెచ్చింపదలస్తూ సెనేటుకు పంపిన సందేశంలో యుద్ధసామగ్రి ఉత్పత్తికి యెట్టి ఆటంకం కలుగకుండా నుండునట్లు చేయటానికి ప్రభుత్వాధికారమును పూర్తిగా చలాయించుటతన ఉద్దేశ్యమని రూజ్‌వెల్టుగారు చెలిపిరి. సమ్మెలుచేసేవారిని యితరవిధములలో పనికి ఆటంకం కలిగించేవారందరిని నిర్బంధముగా సైనికసేవకు తీసుకొనుటకు దీనివల్ల వీలగును.

ప్రతినిధులసభ ఆమోదింపలేదు

సమ్మెలు తుదముట్టించే బిల్లును నిరాకరిస్తూ రూజ్‌వెల్టుగారు చేసిన ఉత్తరువును ప్రతినిధులసభ ఆమోదించలేదు. 244 మంది అనుకూలముగా 108 ప్రతికూలముగా ఓటు చేసిరి. రూజ్‌వెల్టుగారి నిరాకరణను సెనేటు కూడా 56-25 ఓట్లతో ఆమోదించలేదు. దీని ఫలితంగ బిల్లు శాసనమైనది.

సగంమంది పనిలో చేరలేదు

బొగ్గుగనుల పనివారిలో సగంమంది యింకా పనిలో చేరలేదు. పెన్సిల్వేనియాలో రెండు జిల్లాలలో 35 గనులు మూసివేయబడియున్నవి. నిన్న మరి 11 వేలమంది సమ్మెలో చేరిరి. పశ్చిమ వర్జీనియాలో 30 వేల పనివారిలో 10 వేలమంది సమ్మె చేస్తున్నారు. పశ్చిమ పెన్సిల్వేనియాలో 2 లక్షల పనివారిలో 126000 మంది పనిలో చేరకున్నారు. బొగ్గు తక్కువగా నుండుటవల్ల 35కొలములు మూసివేయబడియున్నవి. పిట్సుబర్గులో 14 కొలములు పనిచేయుట లేదు.

సోవియటు సేనల విజ్జృంభణము

వెలికీల్యూకీ, బియల్గరాడుల వద్ద తీవ్రపోరాటము

మాస్కో, జూను 25:—

బాల్టికుదేశమగు లాట్వియాకు 80 మైళ్ల దూరమున రష్యాలో స్మోలెన్స్కు రంగ ఉత్తరభాగమున వెలికీల్యూకీకి సమీపమున నైరృతిగానున్న తమ రక్షణసంస్థని రష్యనులు భేదించినట్లు జర్మను రేడియో ఒప్పుకొనెను.

యూక్రేనురంగమున ఖార్కోవుకు 50 మైళ్ల ఈశాన్యమున బియల్గరాడుకు అతి సమీపమునకు సోవియటుసేన వచ్చినదని ఏడువారముల క్రిందటనే సమాచారము తెలిపెను. ఇంకను బియల్గరాడు జర్మనులవశము కుండి తప్పిపోయినట్లు వార్తలు రాలేదు. ఈ ప్రదేశమున నిన్న యుద్ధము చాలా తీవ్రముగా నుండెను. బియల్గరాడు నేడు కాకున్నా లేదైనను సోవియటు స్వాధీనము కాక తప్పదు.

రెండవరంగం

రష్యావలెనే అమెరికా పట్టుదలతో నున్నది

రూజ్‌వెల్టు ప్రకటన

వాషింగ్టను, జూను 25.—

బ్రిటను అమెరికాలు యూరోపులో వేరొకచోట యుద్ధము ప్రారంభించి జర్మనీకి రెండవరంగము కల్పించి రష్యాపై వత్తిడి తగ్గించవలెనను కోరిక రష్యాకు ఎంత గాఢముగానున్నదో తమకును అంత గాఢముగానున్నదని అమెరికా సంయుక్తరాష్ట్రముల అధ్యక్షులకు రూజ్‌వెల్టుగారు పత్రికావిలేఖరులతో చెప్పిరి. రెండవరంగమును గురించి రష్యా మరల ఇటీవల ఆందోళన బయలుదేరదీసినదిగదా అని పత్రికావిలేఖరులు ప్రస్తావించినమీదట ఈ మాటవచ్చెను.

ఇండియా గవర్నమెంటు

1963-65 సం॥ 3% ఋణము (4-వ యిస్యూ)

ఋణమొత్తము దాదాపు 15 కోట్ల రూపాయలు.

1943 జులై 3 వ తేదీ ప్రారంభమై, 1943 జులై 10 వ తేదిగాని అంతకుముందుగా గాని నోటీసు యివ్వకుండనే ముగింపబడును.

రు 100 ల ఋణపత్రపు యిస్యూవెల రు 95-8-0 లు.

చందాలు నగదుపూర్వకముగాగాని, 1943 సం॥పు 4% బాండ్లుగాగాని అంగీకరింపబడును. ఈ మార్పుకు యివ్వబడు పై ఋణపత్రములు రు 100/- లవి రు 100-4-0 లకు జమ కట్టుకోబడును.

1953-55 సం॥పు 3% ఋణము (4 వ డిఫెన్సు ఋణము)

ఋణమొత్తమునకు మితము లేదు.

1943 సం॥ము జులై 3 వ తేదినుండి మరల నోటీసు యిచ్చువరకు రొఖ్కమునకై బాండ్లు విక్రయింపబడును. 1943 సం॥ము 4% బాండ్లు గూడ 1943 సం॥ జులై 17 వ తేదీవరకు అంగీకరింపబడును.

ఇస్యూవెల రు 100/-లు. ఒక్కొక్కవారమునకు నూటికి 8 దమ్మిడీల చొప్పున యిస్యూవెల వెంచబడును.

ఈ మార్పుకు యివ్వబడు 1943 సం॥పు 4% ఋణపత్రములు రు 100/- లవి రు 100-4-0 లకు జమ కట్టుకోబడును.

బొంబాయి, కలకత్తా, కాన్పూరు, ఢిల్లీ, మద్రాసులలోని రిజర్వు బ్యాంకు ఆఫ్ యిండియా ఆఫీసులలోను, యితరచోట్ల యింపీరియల్ బ్యాంక్ ఆఫ్ యిండియా బ్రాంచీలలోను గవర్నమెంటు ట్రెజరీలన్నిటిలోను యీ ఋణమునకై దరఖాస్తులు తీసికొనబడును.

పూర్తివివరములకు పై ఆఫీసులు, బ్యాంకు బ్రాంచీలు, ట్రెజరీలలో దేనికైనగాని వ్రాసి తెలిసికొనవచ్చును.

వేవెలు గాంధిని చూడవలెను

న్యూస్టేట్సుమెను హితవు

లండను, జూన్ 25:—

న్యూస్టేట్సుమన్ అండ్ నేషన్ పత్రిక యిట్లు వ్రాయుచున్నది:— బ్రిటిషు భారత రాజకీయవైషమ్యాలను తుదముట్టించటానికి భారతీయుల సహకారాన్ని సాధించటానికి క్రొత్తప్రయత్నం చెయ్యటానికి వైస్రాయి మారేతరుణం మంచి అదను చక్కని అవకాశం అని అనవచ్చు. ఫీల్డుమార్షల్ వేవెల్‌గారిందుకు నూతన ప్రయత్నంచేసి, తమకు లభించిన ఈ అవకాశాన్ని విడువరాదు. పాతకక్షలతోనూ, ప్రస్తుత క్లిష్టత్వము, అపభ్రంశంతోనూ పైకిపడుటచేతనకు సంబంధములేదనీ యుద్ధజయమే ప్రస్తుత కర్తవ్యమని అతను ప్రకటించవలెను. ఇది బ్రిటను క్షేమమునకు భారతదేశ క్షేమమునకు అగత్యము. భారతరక్షణకు జపానును ఎదుర్కొటకు ఈ రెండు దేశములు కలసి పనిచేయు మార్గము సాధనము అన్వేషించవలెను. అట్టి ఉద్దేశ్యముతోనే వైస్రాయి గాంధిగారిని సందర్శించవలెను. పరిష్కారము నకై ప్రయత్నించవలెను. భారత రాజ్యాంగ సమస్యను యుద్ధానంతరము వరకు వాయిదావేయుటకు ఒప్పందము చేయించవలెను. ఇది అత్యంతము అనివార్యము. అట్టి తరి ప్రభుత్వము రాజకీయ ఖైదీలను వదలవలసియుండును. పరిష్కారమార్గాన్వేషణమునకు ఏ ఖైదీతోగాని ఎవ్వరుగాని సంభాషింప కోరినచో అందుకు అవకాశము అనుమతి నివ్వవలెను. పరిష్కారమునకు ఎవ్వరే ప్రయత్నములు ప్రతిపాదనలుచేసినను తాను స్వతముగ విచారించెదనని వైస్రాయి ప్రకటించవలెను.

"తాల్పడేను వదల వీలు లేదు"

బొంబాయి హైకోర్టు నిర్ణయం

బొంబాయి, జూను 24:—

శ్రీ కేశవ తాల్పడే హెబియస్ కార్పస్ దరఖాస్తు మూడవదఫా ప్రధాన న్యాయమూర్తి, న్యా॥ చాగ్లా, న్యా॥ వెస్టనుగారల ఎదుట విచారణకు వచ్చెను.

దరఖాస్తుపై ప్రధాన న్యాయమూర్తి తీర్పు నిచ్చుచూ మార్చి 11 వ తేదీన దరఖాస్తుదారు శాస్త్రీయముగనే నిర్బంధము నందుంచబడెనని బొంబాయి హైకోర్టు ఫుల్ బెంచివారు నిర్ణయము నిచ్చియుండగా ఫెడరల్ కోర్టువారు అందుకుగా వ్యతిరేక అభిప్రాయమును తెలిపియుండిరనిరి. తాల్పడే మార్చి 11 వ తేదీన శాస్త్రీయముగ నిర్బంధమునందుంచబడెనా లేదా అనునది ఇప్పుడు ప్రశ్నగాదనిరి. ఆయన అశాస్త్రీయముగ ఇప్పుడునిర్బంధింపబడెనా అనునది ప్రస్తుత విషయము తాల్పడే ఇప్పుడు అశాస్త్రీయంగా నిర్బంధమునం దుంచబడినాడని కోర్టువారికి నమ్మకము కలిగిననే తప్ప ఆయనను వదలుటకు వుత్తర్వు చెయ్యలేము అని న్యాయమూర్తులనిరి.

దరఖాస్తుదారుని తరఫు న్యాయవాది జి. ఎన్. జోషిగారు ఫెడరల్ కోర్టువారికి అప్పీలు చేస్తామని తెలియపరిచారు.



ప్రకటన

ఎలెక్ట్రిక్ మోటార్లు, ఆయిల్ యింజనులకు కాయిల్ బెల్టింగులు అడుగు 1-కి 2"-6 అణాలు; 4"-12 అణాలు; 6"-రు 1/2/- శేల్సుమెన్ కావలెను విజయనగరములకు, రాజా రైస్ మిల్సు, తిరువళ్ళేలి.

వేలం నోటీసులు

విజయనగరం యెస్టేటు యిలాకా చోడవరం ఎ-రాణాయిలాకా దినువ నోటు కాబడిన గ్రామములలోని బంజర్లలో సాగుహక్కుకు నజరానాకు 7-7-43 దిని మధ్యాహ్నం గం॥ 3 లకు చోడవరం రాణా ఆఫీసులో బహిరంగంగా వేలం వేయబడును.

1. చోడవరం గ్రామం సర్వే 300 $\frac{5}{C/2}$ యు 0-20 ట్లు నివేశస్థలం.
2. వేచలాం గ్రామం సర్వే 173, 174 175 ర్లు వెరశి విస్తీర్ణం యు 11-60 ట్లు.
3. పాతవల్స గ్రామం సర్వే 101 రులో సుమారు యు 150 లు.
4. ఆర్లెగ్రామం సర్వే 218, 219, 222, 223, 283 ర్లు విస్తీర్ణం యు 292-64 ట్లు

వివరములను తెలియగోరువారు చోడవరం ఎ-రాణా అమీనుగారికిగాని యెస్టేటు కలెక్టరువారికిగాని వ్రాయవలెను.

విజయనగరం ఎస్టేటు చీపురుపల్లి రణస్థలం రాణాల గ్రామాదులలోని బంజరుభూములు మెట్టుసాగుకు అందుసాగు హక్కు నజరానాకు చీపురుపల్లి మకాంలో 5-7-1943 తేదిని రణస్థలం మకాంలో 6-7-43 తేదిని బహిరంగంగా వేలం వేయబడును. కావలయు భోగట్టాకు ఎస్టేటు కలక్టరు వారికిలేక రాణా అమీనుగారికి వ్రాయవలెను.

చీపురుపల్లి రాణా

			య. శె.
1	జొద్దాం	...	12-36
2	దొమ్మి	...	107-20
3	చెట్టు పాదిలాం	...	10-08
4	బాణావ	...	28-57
5	దేవరపల్స	...	13-65
6	జాడ	...	31-87
7	జగన్నాథపల్స	...	20-45
8	యెందవపేట	...	26-85
9	గెడ్డకంచరాం	...	12-97
10	కొత్తకుంకం	...	49-61
11	గడిముడిదాం	...	97-30

రణస్థలం రాణా

			య. శె.
1	తిరుపతిపాలెం	...	29-01
2	చిట్టివల్స	...	119 29
3	ధర్మవరం	...	616-6
4	కోటపాలెం	...	219-56
5	దొరసాం	...	174-37

(సం) కె. ఎన్. అనంతరామన్,
ఐ. సి. యస్. ఎస్టేటు కలెక్టరు.

విజయనగరం ఎస్టేటు జామిరాణా యీ దిగువ నోటీసు కాబడిన గ్రామములలోని బంజర్లలోని సాగుహక్కు 9-7-43 తేదిని విజయనగరం కోటలోనున్నూ లేదికి రాణాపందుల పాకగ్రామం సర్వే 121 Etc యు॥ 15-99 లేదిమకాంలో 3-7-43 తేదిన రణస్థలం రాణా కొత్తకోటగ్రామం సర్వే 219 etc సుమారు యు॥ 47-00 లు రణస్థలం మకాంలో 6-7-43 తేదినిన్నీ నజరానాకు బహిరంగంగా వేలం వేయబడును.

జామి రాణా

			య. శె.
1	మరుపాడ	...	74-74
2	అన్నంరాజుపేట	...	38-86
3	తొండంగి	...	12 78
4	ధర్మవరం	...	20-02
5	తెన్నుగొడ్డవార	...	10-50

కావలయు భోగట్టాకు ఎస్టేటు కలెక్టరు వారికిగాని సదరు రాణా అమీనుగార్లకుగాని వ్రాయవలెను.

(సం) కె. ఎన్. అనంతరామన్,
ఐ. సి. ఎస్. ఎస్టేటు కలెక్టరు.

ప్రకటన

"విశాఖపట్నం జిల్లా సర్వసిద్ధి శాలూకా తుని సబు రిజిలో చేరిన శ్రీరామపురం గ్రామ కాపరస్తులు వాళ్ళు అయిన పగుల నూకయ్య కుమార్లు నారాయణగారు సుమారు 6 మాసములనుండి మన స్థితిలేక స్త్రీలోలుడై దుష్ప్రవర్తనల వల్ల తనపన్న యావస్తు చరస్థిరాస్తులు అన్యాక్రాంతము చేయుటకు సిద్ధముగా వున్నారు. సదరు అన్యాక్రాంతములు ఎప్పుడు యేబిజరిగినను అని పెల్లవేరపు సదరు నారాయణకు ఒక్కమైనరు కుమారుడు కృష్ణమూర్తి అనువాడు కలడు. పైవిధముగా ఆస్తి అన్యాక్రాంతము జరిగేయడల పైవారుకు కలిగేనష్టమును గార్జియున అయిన నేను తనచర్య చేశి రాబట్టుకోవడమును అని ఇందు మూలముగా తెలియపర్చుచున్నాను."

పందుల అచ్చయ్యమ్మ నిశాని.

గంటలపంచాంగం

స్వభాను సం॥ జ్యేష్ఠ బ॥ దశమి 1943 సం॥ జూన్ 27 ఆదివారం

ఆ॥ రసా 4-1 అశ్వి రా 7-3 వర్జ్యం 8-5 ల 4-40 కు.

బ॥ ఏకాదశి జూన్ 28 సోమవారం

సో॥ ఏ మ 3-29 ఫర రా 7-20 వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ జ్యేష్ఠ బ॥ నవమి శనివారము

దండయాత్రసన్నాహాలు

ఐరోపాదండయాత్రకు ప్రాతిపదికముగ, మిత్రరాజ్యములు ఉత్తరాఫ్రికాయందు సాగించిన యుద్ధచర్యలు ఇటీవలనే ముగిసినవి. పిమ్మట క్షణమైన విశ్రాంతి గొనకయే మిత్రబలములు మధ్యధరాకుండలి ఇటాలియనుదీవుల నాక్రమించుకొని, ఇటలీయందు దిగుటకు నిచ్చెనమెట్లను నిర్మించుకొనుచున్నవి గ్రీసునందుకూడదిగి శత్రులపై దెబ్బ దీయుటకుగాను సిరియా మందును పైప్రెస్ దీవియందును కేంద్రీకరించుకొనుచున్నవి. మధ్యధరాయందు ఆంగ్లో — అమెరికన్ నౌకాబలముల సంరంభమును గాంచి, మిత్రబలము లేక్షణమున వచ్చి పైబడునోయని శత్రువులు తత్తర పడుచున్నారు. వేలకొలది మిత్రవిమానములు ప్రతిదినమును, జర్మనీ, ఇటలీలపై వీరవిహార మొనర్చుచు, శత్రుపట్టణములను, పరిశ్రమలను నిర్మూలమొనర్చి అక్షిసు యుద్ధయంత్రమును శిథిలమొనర్చుచున్నవి. వీనివలన అక్షరాజ్య ప్రజలధృతి చెడుటయె గాక సైనికశక్తిగూడ తగ్గి మిత్రబలముల దండయాత్ర సులభతరమగు నను టకు సందియములేదు. కాని ఈ విమానదాడు లెంత భయంకరమైనను, శత్రుబలము నెక్కువ శిథిలమొనర్పగల్గుట సందియము-జర్మనీ విమానము లిదివరకు ఆంగ్లదేశమున కొన్ని పట్టణములగూడ ఇంచుమించు ఇట్టిదాడులకే గురిచేసెను. కాని అవి బ్రిటిషుప్రజల నేమాత్రం దిగులుపరుప గలుగలేదు. వానిచే కల్గిన నష్టమునుండి కోలుకొనుటకు బ్రిటనున కెక్కువ కాలము పట్టలేదు. అందుచే కేవల మీ విమానదాడులపై నాశ పెట్టుకొనక రెండవరంగమును ప్రారంభింపవలెనని సోవియటునాయకు లిపుడు కోరుచుండుటయు దాశ్చర్యము లేదు.

"రెండవ రంగమును కల్పించకుండ, జర్మనీ నోడింపగల్గుట అసాధ్య"మని సోవియటునాయకు లిపుడు స్పష్టముగ వెల్లడించుచుండిరి. రష్యాయందు వేసవియందు పెద్ద సంగ్రామము లెవ్వియు ప్రారంభముగాకపోవుట కిదియే కారణమై యుండవలెను. అట్టి రెండవరంగము లేనంతవరకు, తాము ఒంటరిగ శత్రు పలక్షులపైబడి పెద్ద పోరాటములకు దలకొనుటవలన అధికనష్టములకు గురియగుటతప్ప ప్రయోజనము లేదని రష్యను నాయకు అభిప్రాయము. అందుచే వారిపుడు స్థానిక పోరాటములతోనే సంతృప్తిపడి యూరకొని, తమబలములు, నాసుముపూర్తిగు కొరకు నిలిచియుండుకొనుచున్నారు. ఆంగ్లో అమెరికను బలములు రెండవ రంగమును ప్రారంభించిన గాని రెండవ వైపున రష్యను సేనలు గూడ శత్రువైపైబడుట కుత్సహించునటులలేదు.

కాని ఈ వ్యవధి, అక్షరాజ్యములు తమ బలముల నధికమొనర్చుకొనుట కుపకరించుచున్నది. అక్షనాయకులు గడచిన మూడేండ్లుగా ఐరోపాతీర సరిహద్దులలో రక్షణ ప్రాకారముల నిర్మించి దుర్భేద్యమొనర్చుకొనిరి. సైనికవృత్తికి వయఃప్రమాణమును గ్రించి బాలురను బాలికలనుగూడ సైనిక కార్యములకు సమీకరించుకొనుచుండిరి. తమ యంత్రశాలలను, ఇతర ప్రాంతములకు మార్చి మిత్రవిమానములబారికి అందకుండ చేసుకొనుచుండిరి. ఇటులనే మరి కొన్ని నెలలవ్యవధి లభించినయెడల అక్షరాజ్యములు ఐరోపాలో తమ స్థావరములకు దుర్భేద్యముగ నొనర్చుకొనవచ్చును. అందుచే రోజులు గడచిన కొలదియు రెండవరంగము క్లిష్టతరమగునని రష్యను నాయకుల భయము. శీతకాలము వచ్చుచో ఐరోపాయందు యుద్ధకార్యముల నిర్వహించుట కష్టసాధ్యము. అందుచే, మిత్రమండలి అచట రెండవ రంగమును దలపెట్టినను, మరెన్ని రంగముల నుద్దేశించినను ఈ లోపునే ప్రారంభింపవలెను; వేసవి గడిచియులోపలనే ఐరోపా భూభాగములయందు విశాలమగు ప్రాంతముల నాక్రమించి, విస్తారమగు సైనికబలముల నెలకొల్పుకొనవలసియున్నది. ఇందుకు ఎక్కువ వ్యవధి లేదు. అయినను ఆంగ్లో అమెరికను ప్రభుత్వము లింకను సింహనాదములతోడను, అట్టహాసములతోడను కాలహరణ మొనర్చుచుండిరేగాని సేనలదింపి శత్రులతో దలపడుట లేదు.

శీతకాలము వచ్చులోపున ఏ దండయాత్ర జరుగని యెడల సంగ్రామ ఫలితముల "నటో యిటో తేల్చ"గల పోరాటము లీవత్సరమసాధ్యమగును. మరియొక వత్సరమనవసరముగ నీ సంగ్రామము సాగి, ఉభయపక్ష దేశములును గూడ అపారమగు రక్తపాతమునకు గురిగావలసి యుండును. అందుచే రష్యను నాయకులు ఐరోపాపై ఆంగ్లో అమెరికను దండయాత్ర కొరకు తొందర పడుచున్నారు. మూడ్వెట్టు అధ్యక్షుడు గూడ నిన్న పత్రికా విలేఖరులతో ముచ్చటించుచు, రెండవ రంగము కొరకు, రష్యనులవలెనే తాను గూడ తపించుచుంటినని చెలిపెను. కాని ఈ సన్నాహములు జరిపి దండయాత్రా సంరంభ మింతత్వరలో కార్యరూపమును దాల్చునాయనునదే ప్రశ్న.

స్వాటోసమీపమున యుద్ధము

కిట్యాంగువైపు శత్రుసేనల దాడి

చుంకింగు, జూను 25:—

చైనా తూర్పు కోస్తాలో క్వాంటంగు రాష్ట్రములోనున్న స్వాటోనేవుకు వాయవ్యమున నగల కిట్యాంగు పట్టణముపైకి గూడ పైపుల నుండి జపానుసేన త్రోసికొనివచ్చుచున్నట్లు వైనీ యు పైనికోద్యోగి చెప్పెను. స్వాటో కిట్యాంగులమధ్య ప్రదేశమున ఘోరయుద్ధము జరుగుచున్నది.

యాంగ్జీ నదీ ప్రాంతమున యుద్ధం

చైనా యుద్ధము జరుగుచున్న మరొక ప్రాంతము యాంగ్జీనదీ ప్రాంతము. హూపే రాష్ట్రి దక్షిణభాగమున ఈ నది దక్షిణపు ఒడ్డున కుంగానకు తూర్పువగల గ్రామమును చైనావారు పట్టుకొని మిటోనీ నుండి త్రోచికోసు జపానువారి సప్లయిలు పోకుండి ఆటంకపరచుచున్నారు.

యాంగ్జీకి ఉపనది యగు హూటూబిడ్డున చాలా స్థలములు చైనావారి ఆక్రమణము క్రిందికి వచ్చినవి.

ఈ నాలుగురాష్ట్రి తూర్పుభాగమున శత్రు సేనలకు నిలయముగా నున్న టికోపట్టణము జపానువారి చేతిలోనుండి జారిపోయినది. షుకాంగలోని శత్రుసేనకు జపాయు మేర్పడుచున్నది.

ఎగుమతి వ్యాపారము

భారతీయులనుండి తొలగిపోవును

ప్రభుత్వమువారికి వాణిజ్యసంఘములు విజ్ఞాపన

కలకత్తా, జూను 25:—

బెంగాల్ ఛేంబర్ ఆఫ్ కామర్సు ఇండియన్ ఛేంబర్, ముస్లిమ్ ఛేంబర్, మార్వారీ ఛేంబర్, మార్వారీ అసోసియేషనుల వారు సమష్టిగా ఇండియా ప్రభుత్వమువారికి విజ్ఞాపన గావించుచు, యుద్ధము మూలకముగా ఈ దేశములోను యితర దేశాలలోను గైకొనబడిన చర్యలవల్ల భారతదేశముయొక్క ఎగుమతి వ్యాపారము భారతీయులనుండి తొలగిపోవునని చెప్పుచున్నారు. వారి విజ్ఞాపనలో ఈ క్రింది విషయములు కలవు

యుద్ధమునకు పూర్వము ఎగుమతి వ్యాపారములో చాలాభాగము భారతీయుల చేతులలో నుండెను. యుద్ధము ప్రారంభమైన తరువాత ఈ స్థితి చాలావరకు మారిపోయినది. ఓడలలో స్థలము నిర్ణయించుపని యిదివరకు భారతదేశములో జరుగుచుండెను. ఇప్పుడు లండనులో జరుగుచున్నది. లండను అధికారులు తమ కంపెనీలకు, అమెరికను కంపెనీలకు అభిమానము చూపుట సహజము. ఇదిగాక, యు. సి. సి. సి. యితర విదేశీయ సంస్థలు తమ ప్రభుత్వముల సహాయముతో సుత్తవ్యాపారము సాగించుచున్నవి. ఇది భారతీయులకు నష్టదాయకము.

తక్కువధరలకు ఎగుమతి

ఈ దేశమునందలి మార్కెటు ధరలకంటె చాలా తక్కువధరలకు ఇండియా, అమెరికాలకు ఇండియా ప్రభుత్వమువారు సరుకులు పంపుచున్నారు. ఇతర దేశములవారు తమ తమ దేశములలో దిగుమతులను, ధరలను కంట్రోలుచేసికొనుటకు మాత్రమే కట్టి ఆక్షేపణాలేదు. కాని భారతదేశ కార్మికులకు నష్టము ఇతర దేశప్రజలకు లాభము కలిగియుపద్ధతిని ఇండియా ప్రభుత్వమువారు రవలంబించుచున్నందుకు యిందు పూర్వకముగా తీవ్రమగు ఆక్షేపణ తెలుపుచున్నాము.

ఎగుమతి దిగుమతుల కంట్రోలు విషయమున ఇండియా ప్రభుత్వమువారు వర్తకుల ప్రతినిధుల నాలోచింపలేదు. తామే చేయుచున్నారు. ఫలితమున భారతదేశ వర్తకులకు కలుగగల నష్టమును వారు విచారింపలేదు. ఇండియా ప్రభుత్వ విధానము బ్రిటనుచే నిర్ణయింపబడుచున్నదను విషయమై యిప్పుడు మేము విచారింప బూనుకొనము. ఐనను భారత ఎగుమతిదార్ల యిబ్బందులను ఇండియా ప్రభుత్వము తొలగింపవలసిగను తలచుచున్నాము.

భారత ఎగుమతిదార్ల యిబ్బందులను తొలగించుటకు ప్రభుత్వమువారు వెంటనే చర్యగైకొనవలసియున్నది.

తిండిలేక మాడవలసిన సమయము వచ్చినది

ధాన్యందిగుమతి చేసికొనవలసిన అవశ్యకత

కలకత్తా, జూను 25:—

నేటి మధ్యాహ్నము బెంగాల్ నేషనల్ ఛేంబర్ ఆఫ్ కామర్సు సభలో నుపన్యసించుచు తత్సంఘాధ్యక్షుడగు ఏ. సి. సేనుగారిట్లు చెప్పిరి:—

తిండిలేక మాడుఅవస్థ యిప్పుడు కలిగినదనియే చెప్పవచ్చును. అనావాయిట్టి అవస్థ యిప్పుడు కలగనిపక్షమున త్వరలో కలుగు సమయము వచ్చుచున్నది. దేశంలో బియ్యం చాలా కొరవగా నున్నవి. కొత్తపంటలు వచ్చుటకు యింకా ఆరుమాసములు పట్టును. ఆయా ప్రదేశములలోనున్న ధాన్యముతోను ఇతర ప్రదేశములనుండి తెప్పించుకొనగలుగు స్వల్ప ధాన్యముతోను మనము మన శాలముగడపవలసియుండును. ప్రజలు ధాన్యము కూడ బెట్టిరనియు, ఈ ధాన్యము ఉపయోగపడుననియు ప్రభుత్వమువారు విస్తారముగా ఆశలు పెట్టికొనియున్నారు. ఈ ధాన్యమంతటిని బయటికి తెచ్చినను అది క్రొత్త పంటలు వచ్చువరకు సరిపోవునని యూహించుట హాస్యాస్పదము. బియ్యమును గోధుమలను భారతదేశమునకు పంపగల దేశములనుండి వంటనే తెప్పించుకొను విషయమై ఇండియా ప్రభుత్వమువారు తీవ్రముగా నాలోచించవలసిన సమయము వచ్చినది.

డెట్రాయిట్ అల్లరులు శత్రుప్రేరితమనుకాదు

న్యూయార్కు, జూను 25:—

డెట్రాయిట్‌లో జరిగిన జాతిద్వేషకరమైన అల్లరులు శత్రుప్రేరితమనుట కెట్టి ఆధారం కన్పించనందున జాతీవిచారణజరుపవలసిన నిమిత్తం లేదని విచారణకమిటీ అధ్యక్షుడు చెప్పెను.

భారత ప్రభుత్వం క్రొత్త ఋణములు

100 కి 3 వంతులు వడ్డీ

ఇండియా ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, జూను 26:—

ఇండియా ప్రభుత్వమువారు తమ ఋణ కార్యక్రమమును నేడు ప్రకటించిరి. ఈ సందర్భమున రెండు ప్రకటనలు జారీ చేయబడినవి. 100 కి 3 వడ్డీకల 1951-54 సం॥పు యూడివడి ఫెన్సు ఋణము ముగింపుచేయబడునని మొదటి ప్రకటన తెలుపుచున్నది 1943 సం॥ జులై 3 వ తేదీ నుండి క్రొత్త ఋణము లకు దరఖాస్తులు స్వీకరింపబడునని రెండవ ప్రకటన తెలుపుచున్నది

రెండు క్రొత్తఋణములు చేయబడును. (1) మూడు రూపాయల వడ్డీకల 1968-65 సం॥పు ఋణము తిరిగి జారీ చేయబడును, (2) నాల్గవ డిఫెన్సు ఋణము జారీ చేయబడును. దీనికి గూడ వడ్డీ 100 కి 3 వంతులు. రొక్క రూపమునగాని, 100 కి 4 వంతులు వడ్డీకల 1943 సం॥ పు ఋణ పత్రరూపమున గాని చందా చెల్లింపవచ్చును.

1968-65 సం॥ పు ఋణము 100 కి 95-8-0 రూపాయలకు జారీ చేయబడును. దాదాపు 15 కోట్ల రూపాయలు లభింపగానే యిది ఆపివేయబడును. జూలై 10 తేదీనుండి అనంతరము చందాలు పుచ్చుకొనబడవు ఋణమును జారీచేసినరోజునే కావలసిన ధనమంతేలు యెక్కువ చేకూరుచో ఋణదాతలు యివ్వదలచిన ఋణములో కొంత భాగమే స్వీకరింపబడును. 1943 సం॥ నవంబరు 30 వ తేదీతో అంతమగు అర్ధసంవత్సరమున కగు వడ్డీ 1943 సం॥ డిసెంబరు 1 వ తేదీన చెల్లింపబడ నుండుటచే, ఋణదాతలు 'ఇన్యూధరతో బాటు' రాబడిపన్ను సర్ ఛార్జీమినహా, 1943 సం॥ జూను 1 వ తేదీనుండి దరఖాస్తుపెట్టు సమయమువరకు వడ్డీ చెల్లింపవలెను.

100 కి 3 వంతులు వడ్డీకల 1958-55 సం॥పు ఋణము 100 రూపాయిలకు జారీచేయబడును. 1958 సంవత్సర ప్రారంభము నుండియు 1955 సం॥ అంతమువరకు ఈ ఋణము 100 కి 100 చొప్పున తీర్చివేయబడును. మితము లేకుండ దీనికి ద్రవ్యము పుచ్చుకొనబడును. మరల తెలుపువరకు ఈ ఋణమును స్వీకరించుచునే యుందురు. జనవరి 15 తేదీన దీనికి వడ్డీ చెల్లింపబడును. ఈఋణముపై రాబడిపన్ను, సర్ ఛార్జీ వసూలుచేయబడును. 1944 సంవత్సరము జనవరితో అంతమగు పూర్తి అర్ధసంవత్సరమునకు వడ్డీ చెల్లింపబడును. కావున ఋణముయొక్క 'ఇన్యూధర' వారమునకు 100 కి 8 పైపల చొప్పున పెరుగును. దరఖాస్తు పెట్టిన తారీఖుండి, జూలై 14 తేదీవరకగు వడ్డీ ఋణపత్రములను జారీచేయు సమయమున రొక్కరూపమున చెల్లింపబడును.

100 కి 4 వంతులు వడ్డీకల 1943 సం॥పు బాండ్లను 100 కి 100-4-0 చొప్పున 1968-65 ఋణముగాగాని, 1958-55 ఋణముగాగాని మార్చుకొనవచ్చును. మొదటి ఋణముగా మార్చుకొనదలచుచో జూలై 10 వ తేదీలోపుగా మార్చుకొనవలెను. రెండవ ఋణముగా మార్చుకొనదలచుచో జూలై 17 వ తేదీలోపుగా మార్చుకొనవలెను. ఇట్లు మార్చుకొన్న పత్రములకు 1943 సం॥ జూలై 31 వ తేదీతో అంతమగు పూర్తి అర్ధ సంవత్సరపు వడ్డీ చెల్లింపబడును.

దరఖాస్తులు బొంబాయి, కలకత్తా, కాన్పూరు, ఢిల్లీ మదరాసులలో రిజర్వు బ్యాంకునందును, ఇతర స్థలములలో ఇంపీరియల్ బ్యాంకు శాఖలలోను ప్రభుత్వ ట్రెజరీలలోను గైకొనబడును.

ఆస్ట్రేలియా పార్లమెంటు కొత్త ఎన్నికలు

ఆగస్టు 14 వ తేదీ జరుగవచ్చును

సిడ్నీ, జూన్ 25:—

ప్రస్తుతపు ఆస్ట్రేలియా పార్లమెంటు రద్దు చేయబడుననే వార్త ఆస్ట్రేలియా ప్రధానాయకర్తనుగారి పార్టీవారికి చాలా ఆశ్చర్యకరంగా ఉంది. ఆస్ట్రేలియా కొత్త ఎన్నికలు ఆగస్టు 14 తేదీన జరుగవచ్చునని అనుచున్నారు. ఈ కర్తనుగారి అధికార కాలంలో ఆస్ట్రేలియాయొక్క సైనికరక్షణములు చాలా వృద్ధిచేయబడెననియు, వారికి పూర్వం ప్రధానమంత్రిగానున్న మెంజీసుగారి కాలంలో కంటె వారికి పూర్వం ప్రధానమంత్రిగా నుండిన ఫాడెనుగారి కాలంలో కంటె కర్తనుగారి కాలంలోనే దేశరక్షణ కట్టుదిట్టములు ఎక్కువగా చేయబడెనని కర్తనుపార్టీవారు వాదించుచున్నారు. ఈ తారతమ్యమును నూహించి తమపార్టీ అభ్యర్థులకే వోట్లు నీయవలెనని రాబోవు ఎన్నికలలో ప్రచారం చేయదలంచిరి.

బ్రిటిషు ఉద్యోగుల పెన్షనులకు ఏర్పాటులు

ఇంగ్లాండులో భారత ప్రభుత్వమువారి ప్రత్యేక ఫండు

(మా ప్రత్యేకవిలేఖరి)

న్యూఢిల్లీ, జూన్ 26:—

విరమించుకున్న ఉద్యోగులకు పెన్షనుల క్రింద, కుటుంబభరణపు పెన్షనుల క్రింద, బ్రావిడెంటు ఫండులక్రింద ప్రతిసంవత్సరము భారతదేశం ఇంగ్లండులో చెల్లింపవలసిన మొత్తములకుగాను, భారత ప్రభుత్వంవారొక "ఫండు"ను ఏర్పరచి, దానిని ఇంగ్లండులో నుంచుటకు నిశ్చయింపబడెనని తెలియుచున్నది.

ప్రస్తుతం బ్రిటిషు చలామణిలో ఆదేశమున నిలువదేలిన మొత్తములనుండి ఈఫండునకు చెల్లించెదరు

పెన్షనులు వగైరా పైనివరింపబడిన ఖర్చులకుగాను, భారత ప్రభుత్వంవారికి మీద సాలీనా 50 లేక 60 లక్షల పౌనుల చెల్లింపవలసి యుండునని అంచనా వేయబడెను.

సాలీనా పైమొత్తము చెలించుటకుగాను ఎంత మొత్తము అవసరమో, అంత మొత్తాన్ని ఇంగ్లాండు పంపుటకు భారత ప్రభుత్వమువారిపుడు ఏర్పాటులు చేస్తారు ఈ యేర్పాటులు, ఇటీవల రైల్వే "ఆన్యుయిటీల" సందర్భమున గావింపబడిన ఏర్పాటులవలెనే వుండును. ఆ సందర్భంలో ప్రభుత్వంవారు నూటికి సాలుకు 2½ వడ్డీవచ్చునని అంచనా వేసి 3 కోట్ల పౌనులను ఇంగ్లాండులో ఒకనిధిగా ఏర్పరచిరి. అదే వడ్డీ రేటు వచ్చునని బ్రిటిషు ప్రభుత్వంవారిపుడు నిర్ణయించుచో, పెన్షనులవగైరాల కొరకు 50-60 లక్షల పౌనుల చెల్లించుటకుగాను 2400 లక్షల పౌనులను భారత ప్రభుత్వంవారి నిధికి జమకట్టవలసియుండును.

ఈ ఏర్పాటులవల్ల ఉద్యోగుల హక్కులకు ఏవిధమగు భంగము కలుగదు. వారికి పెన్షనులు వగైరా చెలింపవలసిన బాధ్యత భారతప్రభుత్వమువారిపైనే వుండును గాని మారదు. సొమ్ము భారత ప్రభుత్వం పేరనే వుండును. కాని బ్రిటిషుప్రభుత్వం ఈ సొమ్మునకు సాలీనా కావలసిన మొత్తం వడ్డీరూపంగా చెల్లిస్తూ వుంటుంది.

ఈనెల 11 తేదీకి భారత దేశానికి ఇంగ్లండునుంచి రు 55,24,86,700 రావలసి వుంది. ఇతర దేశాలన్నిటినుండీకలిపి ఆ తేదీనాటికి భారతదేశము పేర మొత్తము నిలువ రు 7,62,67,8000 లు.

ఈనెల 11 తేదీకి భారత దేశానికి ఇంగ్లండునుంచి రు 55,24,86,700 రావలసి వుంది. ఇతర దేశాలన్నిటినుండీకలిపి ఆ తేదీ నాటికి భారతదేశము పేర మొత్తము నిలువ రు 7,62,67,8000 లు.

రిప్పన్ బిల్డింగులు, 24-6-1943. } ఒ పుల్లారెడ్డి, కమీషనరు.

OBITUARY

వి. ఎక్. రాఘవయ్యగారు, రిటైర్డు డెప్యూటి సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, వాయల్పాడులో తన గృహమందు 23-6-43 తేదీన మరణించెనని తెలుపుటకు విచారించుచున్నాను. అతనిమృతికై భార్య, ముగ్గురు కుమార్తెలు, పెక్కుమంది స్నేహితులు, బంధువులు దుఃఖమున మునిగియున్నారు.

వి. వెంకటశేషయ్య,
అడ్వకేటు, మకాం, వాయల్పాడు.

జ్యోతిషము

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీల్లువేసి పంపిన దేవిమహిమచే ఫలితములు వ్రాసి మీసీల్లు కవరుసహా పంపుటకు రు 1/8/- సం॥ర ఫలితం నెలలవారీ రు 1/12/- పండిత నేమాని సోమేశంశర్మ, కాకినాడ.

బిళ్లలుచేయు యంత్రము

గవర్నరుగారి సర్టిఫికేటు, టాటావారు అండ్ స్టీల్ కంపెనీ, లిమిటెడ్. పి. హెచ్. అస్సాం ప్రభుత్వపు డైరెక్టరుగార్లచే ప్రశంసింపబడినది.

దళసరిగానికిలుపూత పూయబడి ఇత్తడితో తయారు చేయబడినది. 25 తులాలు తూకంవుంటుంది చాలాకాలం పనిచేస్తుంది పనిచేయడం సులభం. అందంగా తయారు చేయబడినది. విదేశపు యాస్పోబిళ్లల పరిమాణంగల వాటిని ½ మొదలు 10 గ్రెయిలు వరకు అన్నిరకాల యాణ్ణము, పేస్టుల నుంచి గం॥కు 350 బిళ్లలను తయారుచేయును ఖరీదు రు. 16/- పోస్టేజి అ. 0.12 0

నచ్చకపోతే డబ్బు వాపసు చేయబడును 15 రోజులతర్వాత ధరలు హెచ్చింపబడును.

THE TABLET MACHINE WORKS
41, Kayasthan Road, Cawnpore
T. N. 11 K. P. C.

"లివర్టెక్స్"
పిల్లల కడుపులో బల్లవ్యాధికి

EDUCATIONAL

మడకశిరబోర్డు మిడిల్ స్కూలులో జరుగుచున్న స్కూలు సంవత్సరములో 4 వ ఫారము పెట్టుటకు పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డైరక్టరుగారు దయతో అనుమతించిరి. ఈ తరగతులు పనిచేయు ప్రారంభింపబడినవి. 4 వ ఫారంలోకి ది 16.7.43 వ తేదివరకు అడ్మిషన్లు తీసుకొనబడును

అనంతపురం ది 23.6-43 } పి. లక్ష్మయ్య, ప్రెసిడెంటు, జిల్లాబోర్డు.

టెండరు నోటీసు

ఇందుమూలముగా ఎల్లరకు తెలియజేయునది ఏమనగా 1943-44 వ సంవత్సరమునకు కర్నూలు జిల్లాబోర్డు స్టేషనరి వస్తువులు సప్లయి చేయుటకుగాను కర్నూలు జిల్లాబోర్డు ప్రెసిడెంటు గారిచే సీల్డు టెండరులు, 1943 వ సంవత్సరము జూలై నెల 8 వ తేది 3 గంటలవరకూ తీసుకొనబడును. రు. 2-0-0 ల రుసుము పంపినవారికి సదరు టెండరు నిబంధనలను కావలసిన వస్తువుల జాబితాను పంపడమవును.

(సం) బీ. పి. శేషారెడ్డి,
ప్రెసిడెంటు డి॥ బో॥ కర్నూలు.

టెండరు

మద్రాసు కార్పొరేషను పట్టణములో ఐదు వేర్వేరుస్థానములలో క్రొత్తగా కట్టబడిన డిస్పెన్సరీ బిల్డింగులకు లేకుకొయ్య గేటులతో గచ్చు, పహారీరోడలను కట్టుటకు, మద్రాసుకార్పొరేషను కమీషనరుగారిచే ది 1943 సం॥ జూలై 9-వ తేదీన సాయంత్రం గం 3 ల వరకు టెండర్లు తీసుకొనబడు.

కాంట్రాక్టుయొక్క మొత్తము విలువ దాదాపు రూ 11,100/- లు.

ఈ ఆఫీసు ఖజానాలో రూ 200/- లు టెండరు డిపాజిట్టుగా చెల్లించి, సదరు వలాను ప్రతి టెండరుతోను జతపర్చవలెను. టెండర్లు తెరచుకాలమున రొక్కముగాని చెక్కులుగాని పరిష్కారాలుగాని అంగీకరించబడవు.

టెండరు, అగ్రిమెంటువగైరాల అచ్చు ఫారాలకు ఇంజనీరుగారివద్ద సెట్టు ఒకటింటికి రు. 10 చెల్లించి తీసుకొనవచ్చును.

ఒకటి లేక యెక్కువ అయిటములకు, తక్కువదిగాని ఏటెండరునుగాని అంగీకరించుటకును లేక యెట్టికారణమును నిరూపింపకయే అన్నిటెండర్లను తిరస్కరించుటకును కమీషనరుగారికి హక్కు కలదు.

రిప్పన్ బిల్డింగులు, 24-6-1943. } ఒ పుల్లారెడ్డి, కమీషనరు.

నోటీసులు

అమలాపురం డి॥ ము॥ కోర్టులో
రిస్యులరు నె. 53/1941
యి. పి. నెం. 270/1942

వాది:—గాదం అప్పల నరసింహారావు నాయుడుగారు.

ప్రతివాదులు:—1 సాంద్రపు జయశింగరాజులు, 2 యీ బాలశింగరాజులు, 3 ఈ కరిశింగరాజులు, 4 యీ రెడ్డి సయిమన్ అనే సాంద్రపురాజులు, 5 యీ జి. యస్. సయిమన్ అనే చంద్రశింగ రాజులు.

ఈ నంబరు డిక్రీప్రకారం వాదికి తనఖా డిక్రీబాకీ రాబట్టుకునే నిమిత్తం తనఖా స్థిరాస్తి విక్రయప్రకటన మరతులు నిర్ణయించుటకు 16-7-43 తేదీకి వాయిదా వేశినారు ప్రతివాదులను ఆరోజున 11 గంటలకు హాజరుకానిచో యక్‌స్పార్టీ చేయుదురని యిందు మూలంగా తెలుపబడినది.

మంత్రిప్రగడ బాలకృష్ణమూర్తి,
వాదితరపు అడ్వకేటు, అమలాపురం

పెనుకొండ డి॥ ము॥ కోర్టులో
O. S. 127/43, I. A. 397/43

వాదులు:— శ్రీరాం రామకృష్ణయ్య వగైరా.

ప్రతివాదులు:—సి. అనంతయ్యవగైరా.

వాదులపరం C. P. C. Order 1 rule 8 ప్రకారము. ప్రచురించిన నోటీసు.

పైకనుపరచిన దావాలో వాదులవగైరాలయొక్క బాకీలు ముందవలెనని సి. అనంతయ్య వగైరాలు తమ మూడు యిందు విషయములో 16-12 40,30-5-42 చేసిన అన్యాక్రాంతములు రద్దుచేయుటకుగాను క్రెడిటర్సరముగ T. P. Act 53 వ సెక్షన్ ప్రకారము దావా చేయబడినది. సదరీ దావా Representative దావాగా అంగీకరించవలెను, I A 397/43 దాఖలు కాబడినది. సదరీ I A. 397/43 14—7—1943 వాయిదా వేయబడినది. ఆక్షేపణ కలవారు అడిషనల్ సబ్‌కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వచ్చునని యిందుమూలకముగా తెలుపబడినది.

పెనుకొండ 23-6-43 } K SubbaRao, వాదులపరం వక

ఉచితము

నెలకు రు 750 లు గణించుకొనండి

ఆందంలోను, కాంతి, కళలలోను అసలు బంగారంవలె నుండు మాస్టర్లింగు న్యూ గోల్డు ఆభరణాలు అమ్ముచు ప్రతినెల మీరు చాలా డబ్బు సంపాదించు కొనగలరు.

ఒక మెడగొలుసు, ఒకజత గుండీలు, ఒకజత చెవిపోగులు, ఒకజత గాజులు, ఒక బొంబాయి ఫ్యాషన్ ఉంగరము గల శాంపిలు సెట్టు శాంపిలుగా పంపబడును. 1 (2-109)

ఏజన్సీవరకులు క్వోటలాగు ఉచితము.

STERLING NEW GOLD CO., (A. P. M.) P. B. 262 Lahore.

మీ గుండెలోగల పైత్యమును ప్రకోపించుము

రసభస్మమును వాడ నవసరము లేదు. మీ పడక నుండి బలముతోను ఉత్సాహముతోను దుముకగలరు

ప్రతిదినము మీ లివరులో నుండి రెండు పింటుల పైత్యరసము ప్రేగులలోనికి ప్రవహించుచుండవలెను. ఈ పైత్యరసము ధారాళముగా ప్రవహింపనియెడల, మీరు తిన్న ఆహారము జీర్ణము కాదు. అది ప్రేగులోనే మిగిలిపోవును. అందువల్ల విరేచన బద్ధక మేర్పడును. దేహమంతయు విషమయమై నీరసము నిస్సత్తువ యేర్పడి ప్రవంచము దుర్భరముగా దోచును.

భేదిమందులు తాత్కాలిక సుఖమునే కలిగించును. ప్రేగులు కదిలినంత మాత్రమున అస్వస్థత తొలగిపోదు. ఈ రెండు పింటుల పైత్యరసము లివరులో నుండి ప్రేగులలోనికి ధారాళముగా ప్రవహింపనియెడల, మీరు తిన్న ఆహారము జీర్ణము కాదు. అది ప్రేగులోనే మిగిలిపోవును. అందువల్ల విరేచన బద్ధక మేర్పడును. దేహమంతయు విషమయమై నీరసము నిస్సత్తువ యేర్పడి ప్రవంచము దుర్భరముగా దోచును.

భేదిమందులు తాత్కాలిక సుఖమునే కలిగించును. ప్రేగులు కదిలినంత మాత్రమున అస్వస్థత తొలగిపోదు. ఈ రెండు పింటుల పైత్యరసము లివరులో నుండి ప్రేగులలోనికి ధారాళముగా ప్రవహించుటకు కార్టర్సు మాత్రలు ఉపకరించును. అందువల్ల మీకు మంచి చురుకుదనము కలుగును. ఇవి నిరపాయకరమైనవి. నెమ్మదిగా పనిచేయును. అయినను పైత్యరసప్రసారమునకు అద్భుతముగా పనిచేయును. యెచుపు ప్యాకేజి మీద కార్టర్సు లిటిల్ లివర్ పిల్సు (Carter's Little Liver Pills) అను పేరు గమనించి కొనుడు. ఇతర నుండులను వాడవద్దు.

CARTER 37

క్రొత్త జీవితము

అతిమూత్రవ్యాధుల నుండి విముక్తి

అతిమూత్రవ్యాధిని పోగొట్టు యీక్రొత్త విధానమువల్ల సంవత్సరములకొలదిగా అనుభవించిన బాధను మర్చిపోదురు. డయామెలిక్, 20 వశతాబ్దపుగొప్ప పరిశోధన. అది సుప్రసిద్ధవైద్యులచేసిఫార్సుచేయబడినది. తారతమ్యగరిమను (Specific Gravity) సమపరచి, ఇంజక్షనులు, పథ్యము, ఉపవాసము మొదలైనవి అవసరములేకుండ నక్కరను తగ్గించును

అన్నిచోట్లను మంచి కెమిస్టులవద్ద దొరకును.

DIAMELIN FOR DIABETES

లోకల్ డిస్ట్రిబ్యూటర్లు : ఆప్సా అండ్ కో, యెస్ప్లనేడ్, మద్రాసు.

అనేక విషయములంగల ఉచిత క్యాటలాగునకు డయామెలికు, పోస్టుబాక్సు, నెం. 55, డిల్లీకి వ్రాసుకొనుడు

అసమానమైన రేడియం ఎమరి



రేడియం ఎమరి తగిన గ్రేడెడ్ గ్రెయిసులలో 10, 12, 14, 16, 18, 20, 300 40, 50, 60, 70, 80, 90, 120, 150 & 20, మెష్ సప్లయిచేయబడును. ఇది రైసుమిల్లులు, పిండిమరలు, ఎమరీ షీటరు, ఎమరీసుడ్డ తయారుచేయుటకు, గ్రైండింగ్ వీల్సు, మెటల్ యిండస్ట్రీ, ఆర్టికల్ యిండస్ట్రీ, యెలెక్ట్రోప్లేటింగ్, వాల్వుగ్రైండింగు మొదలైనవాటికి నుపయోగించును. సోల్ ఏజంట్లు:—

ఆనంద బ్రదర్సు,
మైసూరుబ్యాంక్ బిల్డింగు ఆవెన్యూరోడ్డు.
బెంగుళూరుసిటీ.

దినువారీగా నూనె దొరకును.

సౌత్ ఇండియా కార్పొరేషను (మద్రాస్) లిమిటెడ్,
బెజవాడ.

ఆర్డినెన్సు కేసుల పునర్విచారణ

డిస్చార్జి చేయబడినవారిని మరల కేసులో చేర్చవలెనా?

పెనుకొండ కేసులలో సబ్ కలెక్టరుగారి సందేహం

పెనుకొండ, జూలై 22: —

ఈ యేడాది గగనమహల్ పైభాగమున నున్న స్కూళ్లకు డిప్యూటీ యిన్ స్పెక్టరు గారి ఆఫీసునున్ను, స్థానికబోర్డు హైస్కూలు హాస్టలు గదియున్ను, తనులబెట్టిన కేసులను ఈ తాలూకా కొత్తకోట గ్రామమున ఫారెస్టుబంగళా తనులబెట్టిన కేసులు క్రొత్త ఆర్డినెన్సులప్రకారము ఆర్డినరీ కేసులుగా విచారించబడును. గడచిన 17 వ తేదీ పై కేసులు విచారణకు వాయిదాపేయబడియుండెను. కాని గగనమహల్ కేసులో ముద్దాయిలు 5 మందిలో ఆర్డినెన్సులక్రింద విచారణ జరిగినప్పుడు విశ్వేశ్వరయ్య, (3 వ ముద్దాయి) వి. నారాయణరెడ్డి (5 వ ముద్దాయి) అను యిద్దరును డిస్చార్జు చేయబడిరి. వారిని మరల రప్పింపవలెనా, అక్కరలేదా అను విషయము నిర్ధారణ కానందున పైవిషయమై జిల్లామేజస్ట్రేటుగారిని తెలుసుకొనవలెననియు ఆటుతర్వాత కేసులు పునర్విచారణకు తీసికొనబడునని తెల్పుచు సబ్ కలెక్టరు శ్రీ వి. యస్. నాయక్, ఐ. సి. యస్. గారు, మరల జూలై 3 వ తేదీ విచారణను వాయిదా పేరిరి.

క్రొత్తకోట బంగళా కేసునందు 11 మంది ముద్దాయిలపై ఛార్జీ పెట్టబడిన, పునర్విచారణకు జూలై 3 తేదీ నాటికి వాయిదా వేయబడినది. (స్వ. వి.)

చిరుతపులిని బాకుతో పొడిచి చంపుట

నంద్యాలప్రాంత గ్రామస్థుని సాహసము

నంద్యాల, జూలై 22:—

యీ తాలూకా యందలి భూపనపాడు గ్రామము చెంత పొలములో ఒక చిరుతపులిని ఆ గ్రామవాసియగు శ్రీ బోయతిరిగోపుల నాగన్న అను వ్యవసాయకుడు, చేతిబాకుతో పొడిచి చంపెను.

ఆ గ్రామ సమీపమున తన పొలమున నాగన్న శనివారం రోజున దున్నుచుండగా చిరుతపులి వచ్చి తన కాడియెద్దులపై బడెననియు, నాగన్న దానిని ప్రతిఘటించి చేతిబాకుతో దానిని పొడచి చంపెననియు దెప్పబడుచున్నది. సంఘర్షణయందు నాగన్నకు కొలదిపాటి గాయములు గల్గెను

బహుమతికై, చంపిన చిరుతపులిని యిచటి రివిన్యూ డివిజనలు ఆఫీసరుయొదట ఆదివారం రోజున దేబడెను. (స్వ. వి.)

నంద్యాల మునిసిపలు సంఘ

నంద్యాల, జూలై 22 —

నంద్యాల పురపాలక సంఘసమావేశము వైస్ చైర్మన్ అగు శ్రీయుత రాజా పెద్ద సుబ్బాయుడుగారి అధ్యక్షతను గురువారం రోజున సమావేశమై, పురపాలక సంఘపు 1942-43 సం॥ వార్షిక నివేదికను స్వల్పసవరణలతో నామోదించిరి.

మద్రాసు గవర్నరు గారు కర్నూలు పట్టణమున కేతెంచినపుడు యుద్ధనిధికి యీ మునిసిపాలిటి తరపున రు 5000 విరాళము నొసంగుటకు శ్రీయుత రాజా పెద్ద సుబ్బాయుడుగారు ప్రతిపాదించిన తీర్మానమును సంఘమువారు ఏకగ్రీవముగా నంగీకరించిరి

ఖర్చులు మునిసిపాలిటి వారే భరించు మరతుపై ప్రభుత్వమువారు పుచితముగా నిచ్చుటకు అంగీకరించిన రేడియో సెట్టును యిచటి బస్సుస్టాండు చెంత నుంచుటకు కౌన్సిలువారు తీర్మానించిరి. టౌన్ ప్లానింగు స్కీమును ప్రచురించుటకు ఒక సంవత్సరం కాలావధి నివ్వవలసినదిగా ప్రభుత్వమువారిని కోరుచూ కౌన్సిలు వారు తీర్మానించిరి. (స్వ. వి.)

కృష్ణామండల పోస్టుమెన్లలో యూనస్టాఫ్ యూనియన్

గుడివాడ, జూలై 23:—

పైసంఘ మహాజనసభ యిచ్చట 20-వ తేదీన శ్రీ ఉప్పులూరి కృష్ణమూర్తిపంతులు బి. ఏ., యల్. యల్. బి. గారి అధ్యక్షతను సమావేశమయ్యెను. నూతన సంవత్సరమునకు శ్రీ ఉప్పులూరి కృష్ణమూర్తి పంతులుగారిని సంఘాధ్యక్షులుగను, మహమ్మదు రహీంఖాను సాహెబుగారిని ఉపాధ్యక్షులుగను, యస్. ఆదియ్యగారిని కార్యదర్శిగను, విలక్ష్మయ్యగారిని కోశాధిపతిగను, వి. రంగనాయకులు, యస్. తిరుపతిరాజుగార్లను సహాయకార్యదర్శులుగ నెన్నుకొనిరి. శ్రీయం. భగవంతరాయుడు, పేరుబు రామమూర్తిస్, ఉల్లి సుబ్బారావు, యం. జాన్, వి. వెంకయ్య, ఎం. పాపయ్య, పి. వెంకటరత్నం, కే. మాధవరావు, యస్. వెంకటరామయ్య గారలు కార్యనిర్వాహకవర్గ సభ్యులుగను ఎన్నుకొనబడిరి. (స్వ. వి.)

బుక్కపట్టణము

క్షామపుపనులు

కొత్తచెరువువద్ద మరొకకేంద్రము ఏర్పరుపవలసిన అవశ్యకత

పెనుకొండ, జూలై 23:—

బుక్కపట్టణమువద్ద క్షామపుపనులు రిలీఫపనులుగా మార్చబడి సుమారు 2½ నెలలు కావచ్చినది. కూలీలసంఖ్య దినదినమునకు ఎక్కువగుచున్నది. ఇప్పుడు సుమారు 7000 లకు మించినది. అక్కడికి వచ్చుకూలీలు 10, 12 మైళ్లదూరము వచ్చుచున్నందున, బుక్కపట్టణమునకు 3 మైళ్లదూరమున నున్న కొత్తచెరువునందు మరియొక సెంటరు ఏర్పరచడం ఉచితము? అధికారులు ప్రభుత్వమునకు తెలియచేసియుండిరి. పై విషయమై యుత్తర్వులు యింకను రాలేదు.

కూలీలు రాళ్లుపనులకొట్టుట, రోడ్డురిపేరుచేయుపనులు చేయుచున్నారు. అచ్చటి చార్జ్ ఆఫీసరు శ్రీ రామకృష్ణరావుగారు కూలీలకు కావలసిన ఆహారము, నీళ్ళు, విషయములు తనశ్రద్ధకో గమనించుచున్నారు

అచ్చట పిల్లలకు ఒక బడికూడా ఏర్పాటు చేయబడినది. (స్వ. వి.)

పంచదారకోటాత్గ్గింపు

గంజాంజిల్లా సబ్ కలెక్టరు ఉత్తరువు

బరంపురం, జూన్ 23: —

గంజాంజిల్లా సబ్ కలక్టరుగారు బియ్యం-పంచదార కిరసనాయిలు సప్లైలగూర్చి ఈ క్రింది ప్రకటనచేసిరి.

జూన్ నెల ప్రారంభంగా పంచదార డబుల్ కోటా తీసేసి సింగిల్ కోటాయే యిచ్చు ఏర్పాటుచేయబడుచున్నది ½ వీశ పంచదార కోటాగలవారికి పంచదార అసలే యివ్వబడదు. జూలై మొదలు మరి 5 మాసములవరకు కార్డులో చూపబడిన కోటాలో సగముమాత్రమే మిగతావారి కందరికి యివ్వబడుచుండును. ఇదేపద్ధతి కాఫీ పళోటలన్ను, మిఠాయి చేసేవారికి కూడా నున్నందు వర్తింపచేయబడును. నవంబరు వరకు యిలామితంగానే పంచదారయొసంగుదురు. మాకు పంచదార సప్లై తక్కువ అగుటయే యీ మాలెర్పుకు కారణంగా గుర్తించవలెను.

బియ్యం సప్లై

ధాన్యం నిలవవున్నవారు కూడా పంచదార-కిరోసిన్ కార్డులు చూపెట్టి బియ్యం పట్టుకుపోతున్నారు. ఈ కారణంచేత నిజంగా అవసరమైనవారికి తగినంత సప్లయి జరగడం కష్టం అవుతోంది. అటువంటి కేసులు మాకు తెలియజేస్తే తగినచర్య తీసుకుంటాము.

రేషన్ కార్డులుపోతే మాకు తెలియజేస్తే 0-0-6 ఖరీదుకు కొత్తకార్డు సప్లయి చేస్తాము. అజాగ్రత్తచేత కార్డుపారేస్తే ఒక రూపాయి ఫైను పడుతుంది.

కిరసనాయిలు, బియ్యం, అమ్మకపు అయితర్వాత నిలవలెక్కలు మాకు సర్దిపంపడంలేదు. అంతా ఖర్చైపోయినట్లే ఎక్కౌంటు చూపుతూ మిగతాసరకును వర్తకులు రహస్యంగ అధికధరకు అమ్ముకుంటున్నారు. ఇలాంటి రిపోర్టులు చాలా వస్తున్నాయి. మున్ముందు అట్టి రిపోర్టులు వస్తే చాలా కఠినంగా చర్య తీసుకుంటాము.

చిల్లర

ఇక చిల్లర విషయంలో డిపోలవారు చాలా అల్లరి పెట్టుతున్నట్లు తెలుస్తోంది. నిత్యం అమ్మకం అయినట్లుగానే చిల్లర హోల్సేల్ వార్డరులకూ యిచ్చి నోట్లు పుచ్చుకోవాలి. మర్నాడు ఉదయం తిరిగి ఆ చిల్లర దగ్గర ఉంచుకొని అమ్మకం ప్రారంభించాలి." (స్వ. వి.)

గవర్నరు పర్యటనము - వెనుకొండలో స్వాగతపు ఏర్పాటులు

పెనుకొండ, జూలై 24:—

ఈ పురమునకు, మదరాసు గవర్నరుగారు జూలై 1 వ తేదీ, విచ్చేయుదురని యీ పై సందర్భమున బుక్కపట్టణమునందు జరుగుచున్న క్షామపనులను కూడా చూసెదరని తెలియుచున్నది. అందుకై పైరోడు రిపేరీ చేయబడుచున్నది. త్రోవలో ముఖ్యమైన గ్రామముల యొద్ద పందిళ్ళు వేయబడి అలంకరింప బడుచున్నవి. స్థానికబోర్డు హైస్కూలు కూడ అలంకరింప బడుచున్నది. (స్వ. వి.)

మడకశిరబోర్డు ఉన్నతపాఠశాల

మడకశిర, జూలై 23:—

ఇంతవరకు మడకశిరయందున్న బోర్డు మాధ్యమిక పాఠశాలబోర్డు ఉన్నత పాఠశాలగా మార్చబడుటకు అనంతపురం డిస్ట్రిక్ట్ బోర్డు సర్కిల్ ఇన్ స్పెక్టరుగారి నుండి 20-6-43 తేదీన ఉత్తరువులు ప్రధానోపాధ్యాయునకు వచ్చినవి. 21 వ తేదీ నాడు సాయంకాలము సరస్వతీపూజ జరిపిన తరవాత బడిబాలురతో పురజనులతో మేళతాళములతో పురములో నత్సవము జరుపబడెను. (ఒ. వి.)

సంపాదక లేఖ :

టెంపరరి సెక్షనుల రద్దు

తీవ్ర ఆందోళన జరుగవలెను

ఆంధ్రపత్రికాసంపాదకులకు,

ఆర్యా,

భారతదేశమున ఇదివరకు 100 కి 11 మంది చదువుకొనువారున్నారు. ఇప్పుడు ప్రభుత్వపులెక్కల ప్రకారం 100 కి 12 మంది చదువుకొన్నవారున్నారు. విద్యావిషయములందు ప్రభుత్వవిధానం ఏవిధంగ వుందో చూడవలసియున్నది.

మొదట కపిశేశ్వరపురం, గూడూరు, కొండపల్లి, కోట్లవల్లూరు మిడిల్ స్కూళ్లను బడ్జెట్టులో టను నెపముచే ఎత్తివేయవలచుకున్నది. విద్యార్థిసంఘ తీవ్రకృషివలన, స్థానిక గ్రామస్థుల తీవ్ర ఆందోళనవలన, విద్యార్థుల పట్టుదలవలన ప్రభుత్వము తమ నిర్ణయములను మార్చుకొనినది.

ఇప్పుడు మరల విద్యాలయములపై పెద్ద దెబ్బగా ప్రభుత్వము జూలై 8 వ తేదీలోపున చేరిన విద్యార్థులను చేర్చుకొని తదుపరి చేరువారికి అవకాశము లేకుండాచేసి, బడ్జెటులో టనువంకచే యీ విధానమును అమలుజరిపి తద్వారా టెంపరరీ సెక్షనులను రద్దుచేయదలచుకొన్నది. విద్యావిషయములో లాభదృష్టితో చూచుట చాల శోచనీయము. ఇదివరకే విద్య చాలా తక్కువగా నున్న దేశములో యిట్లు చేయుట విద్యాభివృద్ధికి పెద్ద దెబ్బ. విద్యకు యితర దేశములలోవలె పెట్టుబడి పెట్టి ప్రోత్సహించుటకు బదులు బడ్జెటు తక్కువను కారణముచే యెక్కువమంది విద్యార్థులకు చదువుకొను అవకాశము లేకుండా చేయుట ప్రభుత్వ విద్యావిధానమని వెల్లడియగుచున్నది. ఇందుమూలమున యెంతో మంది ఉపాధ్యాయులు నిరుద్యోగులగుదురు.

కనుక ప్రతివిద్యాలయమునుండి పూర్తియగు ఆందోళన జరుగవలెను. విద్యార్థుల పూర్తి ఐక్యతతో పూర్తిజయమును పొందగలము. ఇదివరకు మిడిల్ స్కూళ్లు ఎత్తివేయునపుడు స్థానిక పెద్దలు ఆందోళనలో పాల్గొని సహాయము చేసినట్లుగానే యీ విషయములో కూడ పూర్తిసహాయముచేసి విద్యార్థులకు విద్య నేర్చుకొను అవకాశము కలుగచేయవలయునని కోరుచున్నాను.

కాట్రగడ్డ వెంకటప్పయ్య,
కృష్ణాజిల్లా విద్యార్థిసంఘ ఆర్గనైజరు, బందరు

జూదగృహముపై దాడి

109 మంది అరెస్టు చేయబడిరి

మదనపల్లి, జూలై 24:—

కలికిరి గ్రామమునద్దర జూదగాండ్ర గృహముపై 21 వ తేదీ నాటిరాత్రి మదనపల్లి సబ్ డివిజను సర్కిల్ ఇన్ స్పెక్టరు శ్రీ షేక్ ఇబ్రహీంగారు దాడిచేసి అచ్చటనున్న వారిని 109 మందిని అరెస్టుచేసి 5000 రూపాయలను స్వాధీనపరచుకొన్నారని యిప్పుడే వార్త వచ్చింది. (స్వ. వి.)

కీ॥ శే॥ పరిమి చక్రపాణినాయుడుగారు

కాకినాడ, జూలై 24:—

స్థానికన్యాయవాది శ్రీ పరిమి చక్రపాణినాయుడుగారు నిన్నసాయంకాలం స్వర్గస్థులైరి. వీరి వయస్సు 75. కాకినాడ పురపాలక సంఘమునకు కొంతకాలము ఉపాధ్యక్షులుగాను, తూర్పు గోదావరి జిల్లాబోర్డు సభ్యులుగాను వుండిరి. తూర్పుగోదావరి జిల్లాలో క్రిమినల్ లాయర్సులో శ్రీచక్రపాణిగారు ముఖ్యులైయుండిరి. (స్వ. వి.)

రుద్రవరం లూటీ-అరెస్టులు

నంద్యాల, జూలై 22 —

శిరువెళ్లతాలూకా రుద్రవరం గ్రామమునందు కొలదిరోజులక్రితము జరిగిన లూటీ సందర్భమున పోలీసువారు 10 మంది నిఅరెస్టుజేసిరి. అంగర్లయందు దొంగసొత్తుగా ప్రవేశించి వస్తువుల నపహరించిరని పోలీసులు వీరిపై చార్జిపెట్టియున్నారు. (స్వ. వి.)

చీరకు నిప్పంటుకొనుటవల్ల మరణము

నంద్యాల, జూలై 22:—

ఈ పురమున దాదాపు 20 సంవత్సరముల ప్రాయపు రెడ్డియువతి ప్రమాదవశాత్తు మంగళవారం రోజున చీర నిప్పంటుకొని దేహమంతయును తీవ్రముగా కాలుటచే ఆస్పత్రియందు జేర్చబడి, మరుచటిరోజున మరణించెను. (స్వ. వి.)

దోను

జూలై 22:— దోను ఫిర్కా రివిన్యూ యిన్ స్పెక్టరుగా యుండిన జనాబ్ వజగల్లి ఖానసాహెబుగారు దోను నుండి, హైదరాబాదుకు స్థానము మార్చికి ట్రాన్సఫరు అయిన సందర్భములో వారికి దోను గ్రామస్థులు స్నేహితులు క్లబ్బువారు విందులు చేసి వారిని 23 వ తేదిన సాగనంపిరి. (ఒ. వి.)

వై. ఎం. సి. ఏ.

రెస్టారెంటు

ఎస్ప్లనేడ్, మద్రాసు.

ఉదయ భోజనము, మధ్యాహ్నభోజనము, టీ, రాత్రిభోజనము, ఐస్ క్రీం, వగైరాలకున్ను, నిపుణులైన వంటవారిచే తయారుచేయబడి, నవీన పద్ధతులపై వడ్డింపబడు హిందూ మాంసాహారమునకును పేరొందిన స్థలము.

SYKES LAW COLLEGE,

KOLHAPUR.

The College affiliated to the Bombay University, will re-open on *Wednesday, the 30th June 1943.* Students who have passed the Intermediate Arts or Intermediate Science or Intermediate Commerce Examination of any recognised University, are eligible for admission. Healthy climate. up-to-date library, personal guidance, facilities for sports and peaceful atmosphere, are some of the advantages of this institution.

For particulars, apply to the Registrar.

B. S. KALELKAR, *Principal*

బహిష్టు—తీవ్రారణంవల్లనైనా, నెలబుతరలడి (నెలసరిపోయినదో) 'కుమారి' (ఋతువర్జిత) గ్యారంటీగా, హానిలేకుండా, యథాప్రకారంగా ఋతుప్రావమును చేకూర్చును. పంటెడనిరోధానికికూడా పనిచేస్తుంది. రూ. 3/-, పోస్టేజి 12 అ. చేరు. మొండి వ్యాధులకు ప్రత్యేకమందు రు 5/-, పి. ఆ. 12. చేరు.
Mrs. P. DEVEE, F. D. S., (M. A.)
Tollygunge, Calcutta.

గొప్పరకం గడియారాలు

5 సంలు గ్యారంటీ. క్రోమియంకేసు చేతిగడియారము రూ 15-8-0 గోల్డెన్ రూ 16-8-0 స్త్రీల సైజు రూ18/- రోల్డుగోల్డు రూ 20/- రెక్టాంగ్యులర్ రూ 25/- 4 జాయల్సుల రోల్డుగోల్డు 10 సంలు గ్యారంటీ. రూ 27/- ప్రశస్తమైనది రూ 30/- పోస్టేజి అణాలు 10/- ప్రత్యేకం ఏరెంటికీగాని ఆర్డరుయిచ్చిన పోస్టేజి ఉచితం.
H. DAVID & CO, P.B. 11424, CALCUTTA.

ఈ పర్యాయం ఈ రకాన్ని అడగండి



• చల్లగా నుండును
• సువాసన గలది
• తృప్తికరంగా నుండును

ఖజానా పెట్టెలు

ఈ ఖజానాపెట్టెలకు అరులిన్నర తాళవంలు అమర్చబడియుండును. రెండు ఉక్కు తాళం చేతులు కలవు. దీనికి రెండువైపుల తెరుచుకొను అమరుకలదు. దానిని కౌంటరుకు గాని, డెస్కుకు గాని, అలమార సొరుగునకు గాని బిగించుకొనవచ్చును.



ఈ ఖజానా పెట్టెయాత తాళం వేసినప్పుడు దానంతటదే దాని అడుగుకు బిగిసికొనును. మళ్లీ తాళం తీసినప్పుడే అది విడిపోవును. ఈ ఖజానాపెట్టెలో అడుగున మరుగుపర్చబడిన ఒకచిన్న సొరుగులో రహస్యమగు స్ప్రింగుతో వేరే ఒక అరను అమర్చవచ్చును. అదనపు ఖరీదుకు చిల్లరపేసుకొను సొరుగులుకూడ యివ్వబడును.

డిస్-ఇంటిగ్రేటర్లు, పిండిమరలు, నూనెగానుగలు, వక్కపొడి మరలు, పవర్ పంపులు, వాటి విడిసామానులు వగైరాలకు, ఇరప్పెట్టె, కాబినెట్లు, కప్‌బోర్డులు, అలమారాలు వగైరాల భోగట్టాలకు వ్రాసుకొనవచ్చును.

మెసర్సు పి. నటేశ మొదలియారు,
59, బ్రాడ్వే, ● ఫోన్ : 2224, స్థాపితం 1914, ● మద్రాసు.

ఫౌండరీ:
నటరాజన్ ఇంజనీరింగు వర్క్సు అండ్ కండిషనింగు ఫ్యాక్టరీ,
5 & 17, లూజర్ చిన్నతంబి మొదలివీధి, కొండితోపు, మద్రాసు. టెలిఫోన్ : 3380

మెషీనరీ బ్రాంచి ఆఫీసు :
17, ఎర్రబాలు జెట్టివీధి,
మద్రాసు.
టెలిఫోన్ : 3245



"భారత శిల్పికారులు తాతానగర్సును గురించి గర్వింపదగును" అని 8-వ సైన్యంలోని పరిశీలకుడు చెప్పెను.

"బాంబులు పడుచున్నప్పుడు స్లిట్-ట్రెంచీలకన్న సురక్షితమైనవి" అని ఒక గన్నర్ ఆఫీసరు 'తాతానగర్సును' ప్రశంసించాడు—ఎనిమిదవ దళం ముందుకు దూచ్చుకొనిపోవుటలో, ఇండియాలో తయారుచేయబడిన ఆర్మర్డు కార్లు అద్వితీయమైన సేవచేయుచున్నవి.

ఆ ఉద్యోగి యింకా యిట్లు చెప్పెను. తన పరిశీలన పోస్టును ముందుకు నడుపుచుండగా, తన 'తాతానగర్' కొక పార్శ్వమున 75 మిల్లిమీటర్ల షెల్ ఒకటి ప్రేలెను. ఆ లోహపురేకులు సొట్టపడినవే కాని యెక్కడా తూటుపడలేదు. అందులోవున్న నలుగురు ఏమి అపాయంలేకుండా బయటపడిరి.

"ఈ 'తాతానగర్ల'కు బారబు లేక షెల్లులు సరిగా మీదపడినవే గాని తూట్లుపడవు." అని ఆ ఉద్యోగి చెప్పెను. "షెల్లింగుకు అవి ఆదర్శప్రాయమైనవి. ఎందుకనగా, శత్రు తుపాకులు మా దాపున ప్రేలితే, మేము చేయవలసిందల్లా ఒక అయిదువందల గజాలు జరగడమే. అప్పుడు శత్రు గన్నరులు తిరిగి మొదలెత్తుకొనవలెను. ఇంక మెషీన్‌గన్‌ల విషయం, అని తగిల్తే 'తాతానగర్సు' పై పెయింటుకూడా రాలదు."

ఎనిమిదవదళంలో నున్న ఒక భారత సైనిక పరిశీలకుడు యిట్లా చెప్పెను. 'తాతానగర్సు' గల దళాలు వాటిమీద యెంతో నమ్మకం కలిగివుంటారు. "షెల్ ఫైరు, బాంబింగు జరుగుచున్నప్పుడు 'తాతానగర్' యేవిధంగా జనుల ప్రాణాలను రక్షించిందీ, యెన్నోకథలు చెప్పారు నాకు" అని వ్రాశాడు. "భారత శిల్పికారులు తమ 'తాతానగర్సు' ను గురించి గర్వింపదగును."

(ఇన్‌టర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్సు వారిచే ప్రకటింపబడిన వార్త)

తాతా ఐరన్ అండ్ స్టీల్ కం॥ లి॥ హెడ్ సేల్సు ఆఫీసు : 102 ఎ, క్లైవ్‌వీధి, కలకత్తావారిచే ప్రకటింపబడినది.

T. N. 3304

భోజనానంతరం నిద్దరవుతుందా?

ఇది కడుపులో చేరిన అన్నం వల్లనే వస్తుంది. అపాన వాయువును పుట్టించి, ఆరోగ్యాన్ని చెడగొట్టుతుంది. బైసురేటెడ్ మగ్నీషియా, 'Bisurated' Magnesia మార్కుంబక మందుకూడుగాని ఏక మాత్రలుగాని పుచ్చుకోండి. బైసురేటెడ్ మగ్నీషియా 'Bisurated' Magnesia ఆమ్లాన్ని పోగొట్టి, బాధనుబారిస్తుంది. బైసురేటెడ్ మగ్నీషియా 'Bisurated' Magnesia మిమ్ముల మంచి ఆరోగ్యంగా నుంచుతుంది. కమ్లు ఎందరివద్దనో దొరుకును.

బైసురేటెడ్ మెగ్నీషియా

నం. 818. V.

QIUNINE SULPHATE TABLETS—5 grs.
100 ... ... Rs. 7
500 30
AMERICAN DRUG CO.,
Post Box No. 2157, Calcutta.

CATARACT
కాటరాక్టు
Degon's EYE-CURE (Regd) మందులతోనుండి యున్న కంటి పొరలును యిలవ కంటిబొట్టులకు గ్యారంటీ అయిన ఔషధం. చేనుకువేలు దీని సంతాన్ని పొందారు. అపాయరహితమైన అపరేషను అక్కరలేదు.
బుడ్డి 1-కి రు. 2/- పోస్టేజి అదనాలు 10/-
KAMALA WORKS,
Panchpota, Bengal.

లోటస్
చిరకాలపు గనోరియాను గూడ రూపుమాపుటలో అద్వితీయమైనది
ఇండియాలో అంతటను సుప్రసిద్ధవైద్యులచే వాడబడి, యోగ్యతాపత్రములు బడసినది. ఆహారనిర్బంధన లేమియు లేవు. వెల ఒక్క బుడ్డి రు. 5 పోస్టేజి వేరు. 5 (2-79)
PADAM CHEMICAL WORKS,
44, Gandhi Square, Lahore.

టి. సి. యన్. గోల్డెన్ మెటల్ సినిలోలకులు



జత 1-కి రు. 3/- 12 జతలవరకు వి. పి. ఖర్చు 10 అ
టి. సి. నాగలింగప్ప అండ్ కంపెని,
280, వాల్‌టాక్సురోడ్డు, పార్కుటౌన్, మదరాసు.
ఏజంట్లు:— శ్రీ కె. యస్. తిరుపతిట్టిగారు,
గోపువారి బిల్డింగు, బెజవాడ.

RANIPEN
RANIPEN
KALES SALES ASSOCIATION,
FORT HOME

ఆయుర్వేదభూషణ పండిత నోరి రామశాస్త్రులవారి
క్షీరవర్ధని
తల్లిపాలను వృద్ధి చేయును
ఆయుర్వేద నిలయం — బెజవాడ.
అన్నిచోట్ల దొరకును

సరస్వతీ పాకెట్ డిక్షనరి
బజారులో నున్న ఈ మాదిరి నిఘంటువులలో శ్రేష్ఠమైనది. సుమారు 17,000 ఇంగ్లీషు మాటలకు తెలుగర్థములు వివరముగా వ్రాయబడినవి. ఇది చేతనున్నవారికి సాధారణముగా పెద్ద నిఘంటువుల అక్కర ఉండదు. హైస్కూళ్లలో చదువు బాలబాలికలకు, ప్రైవేటుగా ఇంగ్లీషు నేర్చుకొనువారికి, ట్యూటర్లకు, మిసల ఉపయోగకరము. పాకెట్టు సైజు. ప్లేటు కాగితాలు. 665 పేజీలు. గిల్టుకాలికో. వెల రు 1-8-0.
వివరములకు:—సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి, అని వ్రాసేది.

కల్ప ఔషధములు
అతిమూత్రం, మేహవాతం, ఉబ్బసం, క్షయవ్యాధి, రక్తపుపోటు, అజీర్ణం, స్త్రీలవ్యాధులు, ఇతర దీర్ఘవ్యాధులకు అమోఘముగా పనిచేయును. కాయకల్పానికి ప్రత్యేక చికిత్స: గుణం కనిపించకపోతే సొమ్ము వాపసుచేస్తాము. ఈక్రింది విలాసానికి వ్రాయవచ్చును, లేక స్వయముగానచ్చి సలహాపొందవచ్చును:
కల్ప పండిత ఇ. శ్రీనివాసాచారి,
నాగేశ్వరరావురోడ్డు, త్యాగరాయనగర్, మద్రాసు.

మదరాసు రేడియో

(28-6-1943 సోమవారం)

మదరాసు 1. 211 మీటర్లు. ఉదయం: 7-30 గం. స్వాగతం. 7-40 గం. 8 కొట్టుడులు. 7-50 గం. తమిళమున వార్తలు. 8-0 గం. 8 కొట్టుడులు. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-30 గం. టి. శ్రీనివాసయ్యంగారు (గాత్రం) 9-0 గం. ముగింపు

మధ్యాహ్నం: 1-0 గం. టి. ఆర్. వి. రాఘవులు (క్లాసియల్ సెట్) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-40 గం. 8 కొట్టుడులు. 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం 8 కొట్టుడులు. 2-10 గం. పి. జి. యస్. వీర రాఘవాచారి (గాత్రం) 2-30 గం. విద్యా విషయములు 3-0 గం. 8 కొట్టుడులు. 3-30 గం. ముగింపు.

సాయంకాలం: 4-0 గం. టి. శ్రీనివాస అయ్యంగారు (గాత్రం) 5-0 గం. యూత్ పిక్షను సంగీతపు 8 కొట్టుడులు. 5-30 గం. కే. సోమతి (గాత్రం) 6-15 గం కే సుల్తాన్ మొహిద్దీన్ (దిల్రుబా) 6-30 గం ఆంగ్లమున వార్తలు. 6-40 గం. వాణిజ్యవార్తలు. 6-45 గం. కే. సుల్తాన్ మొహిద్దీన్ (దిల్రుబా) 7-0 గం. యుద్ధవిమర్శ (తమిళం) 7-10 గం. కే. సోమతి (గాత్రం) 7-35 గం. తమిళమున వార్తలు. 7-45 గం. తెలుగు పసలు గం. 8-0 గం. తిరుచినాపల్లిలో బలె. శ్రీ వెంబై వైద్యనాథభాగవతరు (గాత్రం) 9-5 గం. స్థానిక ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. యుద్ధసహాయ్యయత్నం 10-0 గం. మదరాసు 2 లో బలె 10-30 గం. ముగింపు

మదరాసు 2. 48 73; 41-27 మీటర్లు ఉదయం: 7-30 గం. నుండి 7-40 గం. వరకు మదరాసు 1 లో బలె. 7-40 గం. తెలుగులో వార్తలు. 7-50 గం. 8 కొట్టుడులు. 8-0 గం. నుండి 9-0 గం. వరకు మదరాసు 1 లో బలె. 9-0 గం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 గం. నుండి 2 గం. వరకు మదరాసు 1 లో బలె. 2-0 గం. 8 కొట్టుడులు. 2-5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. నుండి 3-30 గం. వరకు మదరాసు 1 లో బలె. 3-30 గం. ముగింపు.

సాయంత్రం: 4-30 గం. నుండి 6-15 గం. వరకు మదరాసు 1 లో బలె. 6-15 గం. ఖళ్‌ఖూళంలో వార్తలు. 6-22 గం. కన్నడమున వార్తలు. 6-30 గం. నుండి 7-0 గం వరకు మదరాసు 1 లో బలె. 7-0 గం. కే సుల్తాన్ మొహిద్దీన్ (దిల్రుబా) 7-10 గం. గ్రామీయులకై ప్రసారం (తెలుగు) 7-45 గం. నుండి 9-10 గం. వరకు మదరాసు 1 లో బలె. 9-20 గం. రామాయణం. 9-30 గం సంగీతం. 9-45 గం. నుండి 10-0 గం. వరకు మదరాసు 1 లో బలె. 10-0 గం. టి. ఆర్. వి. రాఘవులు (క్లాసియల్ సెట్) 10-30 గం. ముగింపు.

నెరసిన వెంట్రుకలు
పోగొట్టుకొనుడు
"బిలైన్ హైరాయిలు" (రిజిష్టర్డు)



వెంట్రుకలు మంతనెరసినవి, అమాంతాగ్రంగా వల్లగా నినినిలాదమట్టు చేయును. ఇది 10 నంబరములు వైగా దాట్టర్లచే వాడబడి విఫారుచేయబడినది. రంగుపేయడం మానుపెయ్యండి. నేటినుంచే బిలైన్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- కూడుకీపాలు ఔంటు పోస్టేజి ఉచితం.
ఏజంట్లు: అప్పా అండ్ కో,
286, చైనాబజారురోడ్డు, మద్రాసు.
స్టాకిస్టులు:- సి. జే. సేత్, 2, బందర్ వీధి, మద్రాసు, న్యూ స్ట్రీట్, తిరుపతి

శ్రీ కాళేశ్వరరావుగారి ఆరోగ్యం

విశ్రాంతి అవసరమని వైద్యుల సలహా

మదరాసు, జూలై 26:—

మాజీ చీఫ్ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు 23 వ తేదీ రాయవేలూరు జైలునుంచి విడుదలై ఒకరోజు అక్కడనుండి, 24 వ తేదీ సాయంత్రము ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసుచేరి. విడుదల సమయానికి వారికి 103 డిగ్రీల జ్వరముండెను. 150 నుంచి 99 పౌనులకు వారి బరువు తగ్గినది. బాగా బలహీనంగా కనిపిస్తున్నారు. చాలా ఉత్సాహంగా మాట్లాడుతున్నారు. సెంట్రల్ స్టేషనువద్దకు మిత్రులు రామనాథన్ సంతానం డా॥ లక్ష్మీపతి మున్నగువారలు వచ్చిరి. ప్రస్తుతము పంతులుగారు డా॥ లక్ష్మీపతిగారికల్ల చికిత్స నొందుచున్నారు. గట్టి చికిత్స, మంచి విశ్రాంతి అవసరమని వారు సలహానిచ్చిరి.

వ్యాధిలక్షణం

1942 మే మాసమునుంచీ వారు బ్రాంకైటిస్ వల్ల, జ్వరము వల్ల బాధపడుతున్నారు. ఆ స్థితిలో నుండగనే ఆగస్టు 9 వ తేదీన అరెస్టుచేయబడి రాయవేలూరు జైలునకు గొంపోబడిరి. అక్కడకు చేరినతర్వాత బ్రాంకోన్యూమోనియా వచ్చుటకల్ల వీరిని జైలులు అసుపత్రిలో ఇన్-పేషెంటుగా చేర్చిరి. జ్వరం తగ్గినను వారిబలహీనస్థితి అట్లుండగానే ఆగస్టు 30 వ తేదీన వారిని అమరావతి జైలులకు మార్చిరి. అప్పటికే మామూలుగా 150 పౌనులనుండి 118 పౌనులకి వారు తగ్గిరి. అమరావతి జైలులో వారి ఆరోగ్యం మరింత క్షీణదశకువచ్చి 104 పౌనులవరకు తగ్గిపోయిరి. అప్పుడు ఏప్రిల్ 17 వ తేదీన తిరిగి వారిని వెల్లూరు మార్చిరి. అక్కడకు మార్చిన ఒక నెలవరకు వ్యాధి ఒకమాదిరిగనుండెను. మరల మే మాసాంతంనుంచీ వారి బలహీనత, లోకాక నిద్రలేకపోవటం వుండియుండెను. జూలై 18 నుంచి 101 డిగ్రీలనుంచీ 103 డిగ్రీలవరకు జ్వరము నిడుకుండా యుంటూయుండెను. నిన్నగూడా వారికి 101 డిగ్రీలు జ్వరముండెను.

వైద్యుల అభిప్రాయం

వారు తీవ్రమైన బ్రాంకైటిస్‌వల్ల బాధపడుతున్నారని తెలియమాత్రము కాదని ఎక్సరే పరిశీలకులు అనుపత్రిలో తేల్చిరి. కొన్ని మాసాలపాటు బాగా విశ్రాంతి అవసరమని వైద్యులు చెప్పుచున్నారు. ఇవాళ రాత్రి బంధులుజేరి వీరు డా॥ లక్ష్మీపతిగారితో సహా కలకత్తా మెయిలులో బెజవాడ వెడుతున్నారు.

శ్రీ ముత్తురంగ మొదల్యారుగారి విడుదల

మదరాసు అసెంబ్లీసభ్యుడైన సి. ఎన్. ముత్తురంగ మొదల్యారుగారిని నాగపూరు సెంట్రలుజైలులో డిటెన్యూగా వుంచియుండిరి. మొన్న బుధవారంనాడు రాత్రి వీరిని గ్రాండు ట్రంకు ఎక్స్‌ప్రెసులో మదరాసు తీసుకొనివచ్చి పెరంబెన్నియరీలో వుంచారు. నిన్న సాయంకాలం వీరిని విడుదలచేశారు.

వావెలు నియామకం—శ్రీ రంగయ్యనాయుడుగారి ఆశ

— మదరాసు, జూలై 25:—

ఫీల్డుమార్షలు వావెలుగారిని యిండియాలో రాజప్రతినిధిగా నియమించడమును గురించి భారత అసెంబ్లీ సభ్యుడు గద్దెరంగయ్యనాయుడుగారు రీలాసు ఒక ప్రకటన చేశారు.

ఫీ॥ మా॥ వావెలుగారిని రాజప్రతినిధిగా నియమించడమును గురించి పత్రికలలో చాలా విమర్శలున్ను వ్యాఖ్యానాలున్ను వెలువడుతున్నాయి. వీటి నన్నిటిని నేను చదువుతూనే వున్నాను.

ఒక సైనికాధికారిని ఇండియా రాజప్రతినిధిగా నియమించినందుకు ఇండియాలో విజ్ఞాత రాజకీయ నాయకులుకూడా చాలా ఆందోళన పడుచున్నారు. ఫీ॥ మా॥ వావెలుగారు ఈ మహోన్నతాధికారమును వహించిన వెంటనేతనకైనిక దృక్పథమును పూర్తిగా మార్చుకొని ఒక సివిలియను కంటె కూడా చాలా అధికమైన సౌమ్యభావమును తప్పకుండా అలవరచు కొంటారని నేను మనఃపూర్వకంగా ఆశిస్తున్నాను. దేశంలో యేర్పడిన అనష్టఃభవమును తొలగించేందుకు దేశంలోని విఖ్యాత రాజకీయ నాయకులను ఫీ॥ మా॥ వావెలుగారు తప్పకుండా కలుసుకుంటారని కూడా నేను ఆశిస్తున్నాను.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూలై 26 ... 1-0 గం.

పవరసు 1-కి	(టోకు ధర)	59-0-0
పవరసు 1-కి	(చిల్లర ధర)	59-4-0
పెట్లా బంగారు	(తులం)	83-12-0
గోల్డు యూసా తులము 1 కి		82 14-0
నీమపెండి తులము 100-కి	(రెడి)	125 8-0
వెండి తులం	1-కి	1-4-3

వ్రతాచారి సంఘానికి 30 ఎకరాలు

మనవాళ చౌదరిగారి దానం

మదరాసు, జూలై 26:—

నిన్న సాయంకాలం హిందీప్రచార సంఘం వారిహాలులో వ్రతాచారిసంఘం స్థాపకులగు జి. ఎన్. దత్తుగారి రెండవ వర్ధంతి వార్షికసభ జరిగెను. సర్ వేపా రామేశంగారు అధ్యక్షతవహించిరి. కె. సంజీవ కామతుగారు శ్రీ॥ శ్రీ॥ జి. ఎన్. దత్తుగారి దేశసేవను కార్యదీక్షను కొనియాడుచు, వారిజీవిత విశేషములను తెలిపిరి. దక్షిణ ఇండియా వ్రతాచారిసంఘమునకు 30 ఎకరాల మెరక భూమిని శ్రీ కంతపురంవద్ద శ్రీ మనవాళచౌదరిగారు యిచ్చిరనియు, ఆ చోట తాము వ్రతాచారి గ్రామం కట్టదలచితిమనియు తెలిపిరి.

కమర్షియలు క్రెడిట్ కార్పొరేషను కేసు తీర్పు

ఎన్. ఆర్. రామయ్యరు, ఎన్. ఎస్. బాలసుబ్రహ్మణ్య అయ్యరు, ఎ. సి. ఆరుముగంపిళ్లై, టి. కే. నారాయణన్, వై. పి. శాస్త్రి అనువారు చెన్నపురి యందలి కమర్షియలు క్రెడిట్ కార్పొరేషను ఇండస్ట్రియలు క్రెడిట్ కార్పొరేషను కంపెనీలనుండి మోసకృత్యముగా సుమారు రూ 80,వేల పైకమును కొన్ని యంత్రసామగ్రికొను నిమిత్తమై 1941 సం॥ ఏప్రిలు, డిశంబరు నెలల మధ్యకాలంలో బడయుటకు కుట్ర జేసిన నేరములకై ఇండియను పినలకోడు సెక్షను 420 120 (బి) క్రింద మూడో రాజధాని మేజిస్ట్రేటు శ్రీ ఏ జయరామనాయుడుగారు యీ దినం మద్దాయిలకు యీ క్రింద శిక్షలు విధించిరి.

యన్. రామయ్యరుకు 18 నెలలు యన్. ఎస్. బాలసుబ్రహ్మణ్యఅయ్యరుకు 6 నెలలు ఏ. సి. ఆరుముగం పిళ్లకు 1 వారం, టి. కే. నారాయణనుకు 1 వారం కఠిన శిక్షలు విధింపబడెను.

వై. పి. శాస్త్రి నిర్దోషియని వదిలివేయబడెను.

వినోదమంద పన్ను వసూళ్లు

మదరాసునగరంలో వినోదముల పన్ను వసూళ్ల కార్యమును వాణిజ్య పన్నుశాఖకు జూలై 1 తేదీనుండి ఒప్పగించనలెనని రిజర్వుబోర్డుచేసిన సిఫారసును మదరాసు ప్రభుత్వము అంగీకరించెను.

రాకపోకలు

శ్రీ యస్. ఏ. వెంకట్రామన్‌గారు నిన్న రాత్రి కలకత్తాకు దిల్లీ యస్. ఆర్. శివసుబ్బిల్ గారు కొయంబత్తూరుకు వెళ్లిరి.

ఉద్యోగులమార్పు

ఇ. ఏకాంబరరావుగారు మదరాసు చంగల్పట్టుజిల్లా రిజిస్ట్రారు గుంటూరుజిల్లా రిజిస్ట్రారుగ మార్చబడిరి.

ఆర్. ఎస్. మాణిక్యంగారు, పోలీసు డిప్టీసూపరింటెండెంటుగ జూలు 16 నుండి నియమింపబడిరి.

వి. సుబ్రహ్మణ్యయ్యరుగారు బళ్లారి అనంతపురంజిల్లాకు, బి సి. దాసుగారు తూర్పుగోదావరిలో, కె. ఎస్. విశ్వనాథయ్యరుగారు మదరాసు చంగల్పట్టుజిల్లాకు రిజిస్ట్రారులుగ నియమింపబడిరి.

టాక్సీలకు పెట్రోలుకొరత తీరినది

మదరాసునగరంలో గత 8 రోజులు సుమారు 20 టాక్సీలు మాత్రమే అద్దెకు నడచినవి. మిగిలినవి పెట్రోలు చాలక నిలచిపోయినవి. టాక్సీ యజమానుల సంఘాధ్యక్షులగు పి. బాలసుబ్రహ్మణ్య మదల్యారుగారు నిన్న సాయంకాలం రేమనింగు ఆఫీసరుగారిని చూచిరి. ప్రస్తుత కోటా ప్రకారం పెట్రోలు కూపనులను నేడు యిచ్చుటకు వారంగీకరించినందున ఇటీనుండి తక్కిన టాక్సీలను గూడా నడుపుటకు నిశ్చయించిరి. వారికిగల యిబ్బందులను వ్రాతమూలకంగా యిచ్చినచో విచారింతునని రేమనింగు ఆఫీసరు బోష్ గారు చెప్పిరి.

ఇండియను ఫ్రెండ్ ఆర్మ్డ్ సంఘము

పై సంఘమువారి యాజమాన్యమున 27వ తేది సాయంకాలం 6 గంటలకు గోఖలేహాలులో తిరువల్లవేలి వాస్తవ్యుడు బ్ర॥ శ్రీ॥ సుబ్బయ్య భాగవతర్‌గారు "రామదాసు" చరిత్రము హరికథగా జెప్పెదరు.

"ఆంధ్ర విజ్ఞానసమితి"

పై సమితి యాజమాన్యమున 27 వ తేదీ సాయంకాలము 6 గంటలకు సమితి భవనమున "ఆంధ్రుల మానసికతత్వమును" గూర్చి శ్రీ సర్వభూత నందస్వామి గారు ఉపన్యసించెదరు.

హిందీ పరీక్షలు

హిందీ ప్రచారసభవారు జరుపదలచిన పరీక్షలు ఆవని ఆవట్టం సెలవు దినమనుటచే ఆగస్టు 14, 15 వ తేదీలందు కాక 21, 22 వ తేదీలందు జరుగునని యు, రుసుము జూలై 15 లోగా కట్టవచ్చునని యు ద. భా. హిందీ ప్రచార కార్యదర్శిగారు వ్రాస్తున్నారు.

రాయలసీమ ఖామనివారణ

మద్రాసు మహిళల కృషి

చెన్నపురి, జూలు 26:—

"ఖామం తాండవిస్తున్న రాయలసీమ వాసులకు మనం చెయ్యగలిగిన సహాయం సముద్రంలో బిందువువంటిదే గావచ్చు. మనం పూనుకొన్న కార్యస్వరూపాన్ని బట్టి మన యత్నం సఫలమౌతుందనటానికి సందేహంలేదు. మహిళాసంఘం ప్రతినిధులు యింటింటికి తిరిగి బట్టలూ, బియ్యం, ఉప్పు, పప్పూ, వస్త్రం, ద్రవ్యరూపేణ వసూలుచేస్తారు. ఇందుకు యెవ్వరూ గూడా 'లేదు' అనే మాట అనరని తలుస్తాను. అనవద్దనీ ప్రార్థిస్తున్నాను." అని మద్రాసు మహిళా సంఘకార్యదర్శిని శ్రీమతి దుర్గాబాయిగారు నిన్న సాయంత్రం మైలాపూరు ఆంధ్రమహిళాసభవారు నిధివసూలు మార్గాలు ఆలోచించటానికి జరిపిన సభలో చెప్పారు.

శ్రీమతి రాణీ రాజ్యలక్ష్మి మురళీకృష్ణరావుగారు ఖామనివారణనిధికి సభలోనే రూ 116 విరాళం ఇస్తున్నట్లు వాగ్దానం చేశారు.

శ్రీమతి ఆచంట రుక్మిణమ్మ, ఎం. ఎల్. ఎ. గారు అధ్యక్షత వహించారు. అధ్యక్షురాలు తూర్పు ఇండియా కంపెనీవారు వచ్చినప్పటినుండి 1858 వరకూ దేశంలో 18 ఖామాలు అనంతరం 1901 వరకూ 7 ఖామాలు వచ్చినవనీ రాయలసీమలో ఖామం పరిపాటి అయిపోయిందనీ ఇప్పటిప్రభుత్వంవారు ఎంత సహాయంచేసినా, ప్రజాప్రభుత్వమున్నగారి సరిగా వ్యాధిసమస్యల విచారించి సహాయం జరుపలేరనీ, కరువుప్రాంత స్త్రీలు రాళ్లు కొట్టటమేగాక గృహపరిశ్రమలలో గూడా వాళ్లూ సేటట్లు చెయ్యటం ప్రభుత్వ ధర్మమన్నారు. ఇప్పుడు ప్రజలపై బాధ్యత హెచ్చుగావున్నదనీ ఈ నిధికి అంతాగూడా యథాశక్తిగా తృణమో, పణమో విరాళంగా ఇవ్వటం విధిగా పెట్టుకోవాలన్నారు.

సభారంభంలో సుప్రసిద్ధ సంఘసేవకురాలు ముత్తులక్ష్మిరెడ్డిగారి భర్తృవియోగానికి సంతాపం తెలుపుతూ సానుభూతి తెలిపారు. సభానంతరం శ్రీ ఈమని అచ్యుత రామశాస్త్రిగారికునూ తైవెంకటరమణమ్మగారి గాత్రపాటతో సభ ముగిసింది.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, జూలై 26:—

(581 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషీనవప్పు ఆఫీసురకం		
" " "	88-0-0	89-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం		స్టాకులేదు
ఎక్సుపెల్లర్	168-0-0	170-0-0
టెంకాయనూనె 38 పౌనులు గల డబ్బా 1-కి		17-4-9
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు ఖర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం		215-0-0

చక్కెర

కాకినాడ	42-9-3	44-15 9

—:జాతకఫలములు:—

జనన లేదీ, జనన కాల ఘడియలు, ప్రస్తుత వయస్సుతో 2 అరచేతుల ముద్రలు పంపినచో జాతకుని ఆయుర్భాగ్యములు; కళత్రసుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 24 ఫలములు వ్రాసి రు 2.4-0 లకు వి. పి. గా పంపెదను. 8 ప్రశ్నలకుగాని, 1 సం॥వరకు మాపవారి ఫలములకుగాని రు 1-4-0 అగును. ఆకెళ్ల వేంకటశాస్త్రి, గోపాలపురము, (వయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.

శతంకనిగ్రహ మూత్రబిల్లు
సేవించి మీ యౌపనమును, సత్తువను, జీవశక్తిని కాపాడుకొనుడు. అర్ధశతాబ్దముకు మించి ప్రఖ్యాతిబడసిన ప్రశస్తమైన బలవర్ధకౌషధము.
32 మాత్రల డబ్బీ రూ. 1-0-0.
ఆతంకనిగ్రహ ఫార్మసీ
26, బ్రాడ్వే, మద్రాసు.
ఏజెంట్లు:-శ్రీనివాస మెడికల్ స్టోర్స్, బెజవాడ. రాధాకృష్ణ మెడికల్ స్టోర్స్, ఏలూరు. ఆనంద ఫార్మసీ, మచిలీపట్టణము. ఆర్. వి. ఎస్. శర్మ, బుక్ సెల్లరు, రాజమండ్రి.

వీర్యమూర్ధ
క్షీణించిన వీర్యశక్తిని పెంపొందించును. నరములకు పటుత్వమును కండపుష్టి నిచ్చును.
మెదడు పనిచేయువారికి ఆత్మమిత్రము.
మలబారుతయారీ ఔషధశాల

మరాజమల్స్
వజ్రములు
నమ్మకమైన నగలవర్తకులు,
313, ఎన్‌ప్లనేడ్, - - మద్రాసు.

నేషనల్ ఇండియన్
లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్,
హెడ్ ఆఫీసు: మర్కంటైల్ బిల్డింగ్సు, నెం. 9 లాల్ బజారు, కలకత్తా.
బ్రాంచి ఆఫీసు: 334 తంబుచెట్టివీధి, పో. బా. 150 మదరాసు.
నడి ఆఫీసు:-లిచెంటరోడ్, బెజవాడ. బ్రాంచి ఆఫీసు:-1101, సుల్తాన్‌బజార్, హైదరాబాద్ (డక్కన్)

సూచన: సిరోలిన్ బుడ్డియొకటికి రూ 3-12-0 మాత్రమే



మీకు జ్ఞాపకమున్నదా?
ఈ పెట్టె అందరిమధ్య పెట్టినప్పుడు మీ టీతో, ఈ మధురమైన గ్లాక్సో బిస్కట్లను యిష్టంవచ్చినన్ని తినేవారు. యీ యుద్ధంలో పీక్ ఫ్రీన్ బిస్కట్లు ఇండియాకు రావడంలేదు. కాబట్టి, యిప్పుడా దృశ్యములు జ్ఞాపకమాత్రం వుంచుకోవాలి. కాని మనటీపేళ్ల, విజయపతాకములతో తీరిగా, గృహోన్ముఖులై వచ్చింతరువాత ఆ బిస్కట్లు మళ్లీ మీ కంటపడగలవు-
పీక్ ఫ్రీన్ గ్లాక్సో బిస్కట్లు
PEEK FREAN
GLAXO
BISCUITS
No. 13

కలరు కుంకము
సరస్వతి!—లక్ష్మణ్యా! ఎప్పుడు చేసి కళ నేను మీముఖంలో దర్శిస్తున్నదే! ఏమిటమ్మా అది.
లక్ష్మణ్య—కాదమ్మా! ఏమంటారు! మొన్న మా యింటాయన చెన్నపట్నం వెళ్లారుగదా! అప్పుడు టి. సురస్వామిశెట్టిగారికొట్లో కలర్ కుంకుమ కొనితెచ్చారు. అది పెట్టుకొన్నాను. అంతేకదే అక్క!
సరస్వతి:—అ అక్కడు సుకుంటుంది చెప్పుమా కెప్పించుకుంటాను.
లక్ష్మణ్య:—టి. గురుస్వామి శెట్టిగారు
144, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

వసంత కుసుమాకరము
మధుమేహము, రాచకురుపులు, జీర్ణసుఖవ్యాధులు, శుక్లనష్టము, నరముల బలహీనతకు, అతిమూత్రము, తెల్లకుసుమవ్యాధులకు, బాగుగ పనిచేయును. మా ఔషధము, పాశ్చాత్య దేశములయందు వాడబడి ప్రఖ్యాతి గాంచినది.
1 తులము రు. 20-0-0. కేటలాగు, సలహా ఉచితము.
శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.